విద్యార్థి వెలుగు

Volume II-Issue III

March 2019



# KNOWING AND DOING — GOD'S — WILL






– అతిథి సంపాదకీయం

# ది కింగ్‌డమ్ ఉమన్

విద్యార్థి వెలుగు పాఠకులందరికి అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు.

ప్రతి సంవత్సరము మార్చి నెల 8వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలందరికి సమాన హక్కులు కల్పించి, వారి సేవలను గుర్తించి వారిని గౌరవించాలని 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' గా యునైటెడ్ నేషన్స్ నిర్ణయించింది. ఈ మహిళా దినోత్సవాన్ని మొట్టమొదట న్యూయార్కు నగరంలో 1908 ఫిబ్రవరి 28 నిర్వహించారు. 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా స్త్రీలు న్యాయం, స్వేచ్ఛ సమానత్వం కోసం పరితపించి పోరాడుతున్నారు. కానీ ప్రతీ సమాజంలో స్త్రీ రోజూ అవమానాలకు, అత్యాచారాలకు, గృహహింసకు, హత్యలకు, వివక్షతకు, అన్యాయానికి గురిఅవుతూనే ఉంది. విచారకరమైన విషయం ఏమిటంటే మొదటి శతాబ్దములోని స్త్రీలు ఇంతకంటే దౌర్భాగ్యపు స్థితిని అనుభవించారు. అప్పటి సమాజం స్త్రీని ఒక వస్తువుగాను, జంతువుతో సమానంగానూ చూసింది. కానీ కృపగల దేవుడు లోకానికి వెలుగైయున్న మన ప్రియ ప్రభువైన, క్రీస్తుయేసు ద్వారా అందరి జీవితాలలో వెలుగు నింపాడు.

యేసు క్రీస్తు జీవితంలోని ముఖ్యఘట్టాలలో స్త్రీలే ప్రముఖ సాక్షులు. ఆయన నమ్మకమైన శిష్యులు. ఆయన దయకు పాత్రులు. అనేకసార్లు సమాజంలో ఉన్న కట్టుబాట్లు వారిని బంధించి, భయపెట్టినా ప్రభువు ప్రోత్సాహంతో వారు తమ ఉనికి చాటారు. స్వరాన్ని వినిపించారు.

జీవితాలను దేవుని కృపకు అప్పగించుకొని పరిపూర్ణం చేసుకొన్నారు. ఆ సంస్కృతిలో స్త్రీలకున్న వ్యతిరేక, తిరస్కార భావాన్ని ప్రభువు త్రోసిపుచ్చి, వారికి అపూర్వ గౌరవాన్ని అందించి విలువను ఒనకూర్చారు.

ప్రభువు జననం, శిలువ మరణం, పునరుత్థానంలో స్త్రీలే ముఖ్యభాగమైనారు. జనన, పునరుత్థాన శుభవార్త వారికే మొదట ప్రకటింపబడ్డాయి. తల్లియైన మరియతో పాటు యెలీసబెతు, అన్న ఆయన జననంలో, మేరిమగ్దలీన, సలోమి, యోహన్న ఆయన పునరుత్థానంలో ప్రామాణిక సాక్ష్యులు.

ఇది మొదలుకొని అన్ని తరముల వారును నన్ను ధన్యురాలందురు అన్న తల్లి మరియ ప్రభువు జననాన్ని శిలువ మరణాన్ని పునరుత్థానుడైన క్రీస్తును కన్నులారా చూచిన ధన్యురాలు.

తన ప్రియకుమారుని ఈ లోకంలోనికి పంపి మానవులందరినీ రక్షించాలన్నది దేవుని గొప్ప ప్రణాళిక. ఆ ప్రణాళికలో గుర్తింపులేని, పేద, అమాయక టీనేజ్ బాలిక మరియను దేవుడు ఎన్నుకున్నాడు. వడ్రంగి వాడైన యోసేపుకు ప్రధానం చేయబడి, భవిష్యత్తు గురించి కలలు కంటున్న మరియ జీవితంలో ఊహించని ఈ సంఘటన ఆమె కలల ప్రపంచాన్ని తలక్రిందులు చేసింది. పరిశుద్ధాత్మ వలన సర్వోన్నతుడైన దేవుని కుమారుని తాను గర్భము ధరించినది దూత వలన తెలియజేయబడిన మరియ దేవుని మహోన్నత ఉద్ధేశ్యాల నిమిత్తం సజీవయాగముగా తనను తాను అర్పించుకున్నది.

పెళ్ళికి ముందే గర్భం ధరిస్తే తన భర్త ఆమెను విడనాడవచ్చు. కుటుంబం వెలివేయవచ్చు. స్నేహితులు తిరస్కరించవచ్చు. సమాజం హేళన చేయవచ్చు. మోషే ధర్మశాస్త్ర ప్రకారం రాళ్ళతో కొట్టబడి చంపబడవచ్చు. ఈ సహేతుక భయాలన్నిటిని "ప్రభువు నీకు తోడైయున్నాడు" అన్న దేవుని దూత గబ్రియేలు వాగ్దానంతో ఎదుర్కొని "నీ మాట చొప్పున నాకు జరుగును గాక" అన్నది. మరియ వ్యక్తిగత కుటుంబ, సమాజం ఆకాంక్షల కంటే ప్రభువు చిత్తం చేయడానికి ప్రాధాన్యత నిచ్చినది. లూకా సువార్తలోని మరియ స్తుతి గీతం (Magnifieat) లో చూస్తే చాలా చిన్న వయస్సులోనే దేవుని వాక్యం పట్ల ఆమెకున్న అవగాహన అద్భుతంగా కనపడుతుంది. దేవుని నామ ఘనత, ఆయన మంచితనం పట్ల తనకున్న లోతైన భక్తి ప్రగాఢ విశ్వాసాన్ని చాటుతుంది. అందుకే తన ప్రసవ సమయంలో దేవుని గొప్ప ప్రణాళికలను అర్థం చేసుకుని తనను ప్రేమిస్తున్న భర్త తప్ప తనతో ఎవరూ లేకున్నా భయపడలేదు. సర్వోన్నతుని కుమారుని పరుండ బెట్టటానికి కేవలం పశువుల తొట్టి దొరికినా, దేవుని మంచితనంపై నమ్మకముంచింది. బాలుడైన యేసును హేరోదు నుండి రక్షించడానికి రాత్రికి రాత్రే ఐగుప్తునకు ప్రయాణమై వెళ్ళవలసి వచ్చినప్పుడు క్లిష్ట ప్రయాణాలకు, అనుకోని పరిస్థితులకు నూతన సవాళ్ళకు మరియ తనను తాను సర్దుబాటు చేసుకుంది. దేవుడు మరియ, ఆమె కుమారుని సంరక్షణ గూర్చి యోసేపును కలల ద్వారా నడిపిస్తున్నప్పుడు తన భర్తకు సంపూర్ణ విధేయత చూపి అతనిని వెంబడించింది

బాలుడైన యేసు బాల్యంలోని ప్రతి అనుభవాన్ని ఆయన తల్లి మరియ తన హృదయములో భద్రము చేసుకున్నది.

**March 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# contents

| | |
|---|---|
| నీ చిత్తమే జరుగును గాక... | 4 |
| "వివాహం - దేవుని చిత్తం' | 7 |
| ఆయన జత పనివానిగా..... | 11 |
| Maintaining Unity in the Fellowship | 17 |
| దేవుని ప్రణాళికలో విద్యార్థి | 20 |
| ధీర నారి - దెబోరా | 24 |

## EDITORIAL BOARD
Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
Mr. David Bollampally, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details
Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform office or SMS after deposit to
Ph. 7386598974/ 8074042465

**TOPICS: April : Career Guidence**
**May : Leadership**
**June: Relevance of UESI in this age**
**July: Prayer**
**August: Church**

Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com

యేసు క్రీస్తు పరిచర్య ప్రారంభించిన తరువాత ఆయనతో తనకున్న తల్లి కుమారుల సంబంధాన్ని మార్చుకోవడానికి, రక్షకునిగా అంగీకరించి, ప్రభువుగా జీవితాన్ని సమర్పించుకోవడానికి మరియకు చాలా సమయమే పట్టింది. కానా విందులో ప్రభువు అమ్మా నాతో నీకేమి పని? నా సమయమింకను రాలేదని చెప్పి ఆమె అధికారం నుండి తనను వేరు పరచుకోవడం ప్రారంభించాడు. 12 సం॥ల వయస్సులో నజరేతునకు వచ్చి తల్లిదండ్రులకు లోబడియున్న ప్రభువు ఇప్పుడు పరలోక తండ్రి ఇష్టాన్ని మాత్రమే చేయడానికి రక్తసంబంధ బంధుత్వాలకు, మానవ ఆలోచన ప్రలోభాలకు వేరుగా తన అధికారాన్ని ధృఢపరుస్తూ వచ్చాడు. అది మరియకు వెంటనే బోధపడలేదు. యుక్త వయస్సులోనే తన వయస్సునకు మించి పరిణితిని చూపిన మరియ యేసు క్రీస్తుని తల్లిదండ్రులకు విధేయుడై జీవించిన కుమారునిగా, భర్త మరణం తరువాత కుటుంబ బాధ్యతను మోసిన వానిగానే చూస్తుంది కాని నశించిన దానిని వెదకి రక్షించేందుకు వచ్చిన మనుష్య కుమారుని
చూడలేకపోయింది.

అయితే ముందున్న అభిప్రాయలేమైనా గానీ తీవ్ర మానసిక వ్యధను అనుభవిస్తున్న తల్లిగానే కాకుండా ఒప్పింపబడిన పాపిగా యేసయ్యను గొల్గొత వరకు వెంబడించింది. ప్రభువు కూడా ఆమె సంరక్షణ బాధ్యతను యోహానుకు అప్పగించి విశ్వాస కుటుంబంలోనికి మరియను చేర్చాడు.

పునరుత్థానుడైన ప్రభువును చూసిన మరియ 3సం॥పైగా తనకున్న సందేహాలు, కలవరాన్ని తీసువేసుకొని తన కుమారులతో పాటు మేడ గదిలో సంఘంతో కలిసి ఏక మనస్సుతో ప్రార్థించింది. పరిశుద్ధాత్మని పొందింది.

సువార్తలో దేవుడు మరియ గూర్చి వ్రాయడానికి కారణం. మనం ఆమె జీవితంలోని ధృఢ విశ్వాసాన్ని అనుకరిస్తూ, బలహీనతలను అధిగమించాలనే. సందేహాలను విడనాడి మరియలా ప్రభువును సంపూర్ణంగా వెంబడిద్దాం. ముందు తరాల వారికి ఆశీర్వాదాన్ని అందించేందుకు తీర్మానించుకుందాం.

– సహోదరి మాధవి సుధీర్ కుమార్,
హైదరాబాద్.




– ముఖచిత్ర కథనం

# నీ చిత్తమే జరుగును గాక...

జీవితం నిర్ణయాలతో ముడిపడి ఉంటుంది. స్నేహితులు, హితులు, బంధువులు మన నిర్ణయాలలో భాగస్వాములు. చాలా సందర్భాల్లో మనకున్న పరిజ్ఞానం, ఇష్టం/చిత్తం మన నిర్ణయాలకు కేంద్ర బిందువుగా ఉంటుంది. కాని బైబిల్ ఇలా చెబుతుంది... ఎవరు కూడ తమ జీవితాన్ని స్వంతబలంతో నడిపించుకోలేరు (యిర్మీయా 10:23) కాబట్టి దేవుని చిత్తంలో నిరంతరం జీవించుట కంటే అద్భుతమైన విషయం ఇంకొకటి లేదు. మనలో ప్రతి ఒక్కరి పట్ల దేవునికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉంది. దేవుని చిత్తం అనునది మనపట్ల ఆయనకున్న ఓ మహత్తర ఉద్ధేశ్యం. దేవుని చిత్తం తెలుసుకోవడం ఎంత ప్రాముఖ్యమో, చిత్తశుద్ధితో అనుసరించడం కూడా అంతే ప్రాముఖ్యం.

యేసు ప్రభువు మాదిరిని అనుసరించవలెనని బైబిల్ గ్రంథము కోరుచున్నది (1 యోహాను 2:6). యేసయ్య తన యొక్క జీవితములో, పరిచర్యలో తండ్రి యొక్క చిత్తమును నెరవేర్చుటయే ముఖ్య నియమముగా పెట్టుకున్నాడు, తన తండ్రి చెప్పేంతవరకు ఎక్కడకు వెళ్ళలేదు. తన తండ్రి చిత్తము నేరవేర్చుటే ఆయన అనుదిన ఆహారమైయున్నది (యోహాను 4:34). శరీరమును పోషించుకొనుటకు మనుష్యులు ఏ విధముగా ఆధార పడతారో, అదేవిధముగా తన్ను పంపిన వాని చిత్తమును నెరవేర్చుట కొరకు ఆయన తృష్ణగొనియున్నాడు.

**1. దేవుని చిత్తము శ్రేష్టమైనది:**

ఒక వేళ నీవు కారు చీకటిలో, దట్టమైన అడవిలో ఎటు వెళ్ళాలో తెలియకున్నప్పుడు, ఆ అడవి గురించి అణువణువునా తెలిసిన వ్యక్తి మరియు నీవు పూర్తిగా నమ్మదగిన వ్యక్తి ఆ సమయములో నీతో ఉంటే నీవు ఎంతగానో సంతోషిస్తావు. ఆయన ఏ మార్గములో వెళ్ళినా నీవు అతనిని ఏమి ప్రశ్నించకుండా సంతోషముతో వెంబడిస్తావు.

మన వృత్తిని, జీవిత భాగస్వామిని ఎంచుకొనుటకు, జీవితంలోని ప్రతి చిన్న విషయంలోనూ, పెద్ద విషయాల్లోనూ తీసుకునే నిర్ణయాలు మన భవిష్యత్తు అంతటిని ప్రభావితం చేస్తాయి. ప్రతి మార్గములో ఉన్న ప్రమాదాలు, మనకోసం సాతాను వేసిన వలలు గూర్చి మనకు తెలియదు. అయినా కూడా ఏ మార్గములో వెళ్ళాలో మనము నిర్ణయము తీసుకోవాల్సిందే, ఇటువంటి పరిస్థితుల్లో మన భవిష్యత్తు మొత్తము తెలిసిన వ్యక్తి మన ప్రక్కన ఉంటే ? మన విమోచకుడైన యేసయ్య, సర్వమును ఎరిగిన ఆయన సురక్షిత మార్గములో మనలను నడిపించుటకు సిద్ధంగా ఉన్నాడు. ప్రతి విషయంలో ఆయన ఎంపిక జీవితానికి శ్రేష్టమైనదిగా ఉంటుంది.

**2. దేవుని చిత్తము కనుగునే ముందు...**

శ్రేష్టమైన దేవుని చిత్తమును తెలుసుకొనుటకు దేవునితో సరియైన సహవాసమును కలిగి ఉండాలి. దేవుని కొరకు తృష్ణ కలిగి జీవించాలి. మనము దేవుని చిత్తము తెలుసుకోవాలంటే కొన్ని షరతులను నెరవేర్చాలి.

**1. విశ్వాసము –**

ఆత్మీయంగా బాగా ఎదిగిన వారికి మాత్రమే దేవుని చిత్తం తెలుస్తుందని చాలా మంది అనుకుంటారు. ప్రభువుతో మనము ఎంతగా సమయం, సహవాసం కలిగి ఉంటామో అంత శ్రేష్టముగా ఆయన మనసును/చిత్తాన్ని తెలుసుకోగలము. చిన్నలు మొదలుకొని పెద్దల వరకు తన పిల్లలందరూ వ్యక్తిగతముగా తనను తెలిసికొందురని దేవుని వాక్యం తెలియజేస్తుంది (హెబ్రీ 8:10,11) కాబట్టి మనలో ప్రతి ఒక్కరు తన చిత్తము కొరకు చూచే ప్రతి వారికి ఆయన ఆనందముతో తెలియజేస్తాడనే "సంపూర్ణ నిశ్చయత గలిగిన విశ్వాసముతో" ఆయన యొద్దకు రావలెను.

విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడుగా ఉండుట అసాధ్యం కాబట్టి మనం విశ్వాసంతో, ఆసక్తితో ఆయన చిత్తాన్ని తెలుసుకొనుటకు ఇష్టపడాలి. నూతనంగా రక్షించబడిన నాటి నుండే/విద్యార్థి దశ నుండే ఆయన చిత్తాన్ని తెలుసుకొంటూ బ్రతకడం ప్రారంభించాలి.

**2. స్వంతము నందు నమ్మికయుంచక పోవుట –**

ఆత్మ సంబంధమైన విషయములలో స్వంత జ్ఞానమును ఆధారము చేసుకునే వారు క్రైస్తవ జీవితము యొక్క మూల పాఠములను నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అపోస్తలుడైన పౌలు గారు ఎంతో జ్ఞానవంతుడైనా తన మీద తాను ఆధారపడక దేవుని మీద ఆనుకున్న వాడై లోక జ్ఞానము/స్వంత జ్ఞానము దేవుని దృష్టికి వెర్రితనమని కొరింథీయులకు తెలియచేశాడు. (1 కొరింథీ 3:18,19). మన స్వంత శక్తి సామర్థ్యాల మీద నమ్మకము ఉంచటము వలన దేవుని చిత్తమును ఆసక్తితో వెదకము. అనేక సందర్భాలలో మనస్సును పూర్తిగా మన ఇష్టంతో నింపుకొని దేవుని వాక్యము నందలి విషయాలను సైతం మన ఇష్టానికి అనువుగా మార్చుకొని స్వంత చిత్తం పై నమ్మకం ఉంచుతాము ఇది ఆత్మీయ జీవితపు ఎదుగుదలకు గొప్ప ఆటంకం.

**3. ప్రతి విషయములో విధేయత చూపుట -**

వివాహ విషయములో దేవుని చిత్తమును తెలుసుకొనుటకు ఆసక్తి చూపుతాము కాని ఉద్యోగ విషయములో, డబ్బును ఖర్చు పెట్టే విషయంలో అంత ఆసక్తి చూపక పోవచ్చు. ప్రతి విషయంలో ఎవరైతే దేవుని నడిపింపును కోరుతారో వారిని మాత్రమే అయన నడిపిస్తాడు. మన మార్గములన్నిటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొని జీవితములోని ప్రతి విషయములో ఎవరైతే దేవుని నడిపింపును అంగీకరిస్తారో వారిని మాత్రమే అయన నడిపిస్తానని వాగ్దానం చేశాడు (సామెతలు 3:6). ప్రభువా నేను ఎవరితో స్నేహం చేయాలి, ఏ రూమ్ లో ఉండాలి, ఏ కోర్సు లో చేరాలి, ఏ ప్రాంతానికి వెళ్లి చదవాలి అనే ప్రతి చిన్న చిన్న విషయాల్లో దేవుని చిత్తాన్ని తెలుసుకొనుటకు మరియు విధేయత చూపుటను ఆనవాయితీగా, అలవాటుగా చేసుకోవాలి.

**4. షరతులు లేకుండా అప్పగించుకొనుట -**

"తండ్రీ, నా చిత్తము కాదు నీ చిత్తమే నేరవేర్చబడును గాక" అని యేసయ్య ఎలాంటి షరతులు లేకుండా తనంతట తానూ తండ్రికి అప్పగించుకోవడం మనకు గొప్ప మాదిరి. మన శరీరము/ దేహము ఎక్కడ, ఎలా ఉపయోగించబడాలి అనే విషయములో మన స్వంత చిత్తానికి మరియు ఇష్టాలకు చనిపోవాలి. అలాంటి స్థితిలో మాత్రమే మనము ఆయన చిత్తమును తెలిసికోనగలము. (రోమా 12:1,2). ఆయనతో మనకు ఉండే సహవాస సంబంధాన్ని బట్టి ఆయన తన చిత్తాన్ని తెలుసుకొనడం సులభం కాని దానికి విధేయత చూపడం చాల మూల్యంతో కూడినది. ఎలాంటి షరతులు లేకుండా దేవుని చిత్తానికి లోబడిన అబ్రాహాము తరాలకు ఆశీర్వాద కారకుడైయ్యాడు.

**5. నూతన పరచబడిన మనస్సు -**

"మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి" (రోమా 12:1,2) మనము క్రొత్తగా జన్మించినప్పుడు మనలో నివసించుటకు వచ్చిన దేవుని ఆత్మ ఈ లోకపు ఆత్మకు విరోధముగా ఉంటాడు. కాబట్టి మన ఆలోచనా విధానము పూర్తిగా నూతన పరచబడి యేసయ్య స్వారూప్యములోనికి ఎదుగుతూ ఉండాలి. ఈ లోక మర్యాదను అనుసరించడం వ్యక్తి యొక్క మనస్సులో ఉంటుంది. ఇది అనేక మార్గాలలో, కనబడుతుంది. ముఖ్యంగా నిర్ణయాల్లో కనబడుతుంది. ఉదాహరణకు ఒక వివాహము కొరకు చూస్తున్నపుడు కుటుంబ ప్రతిష్ట, కులం, కట్నం, స్థాయి, భౌతిక సౌందర్యం, సంపద అను వీటన్నిటిని బట్టి ప్రభావితం చేయబడతాం. మనము దేవుని చిత్తమును కనుగొనాలంటే లోక సంబంధమైన ఉద్దేశ్యములను తొలగించుకోవటం ఎంతో ప్రాముఖ్యం మరియు మనస్సులు రూపాంతరము పొందుటకు మరియు లోక సంబంధమైన ఆలోచనా విధానము నుండి విడిపించబడుటకు ఆయనను అనుమతించాలి.

**3. దేవుని చిత్తమును కనుగొనుట**

దేవుని చిత్తం అసాధారణ పద్ధతుల ద్వారానే తెలియబడాలని ఏమిలేదు, అయన తన చిత్తమును ఒక బ్లూ ప్రింట్ లాగానో, పవర్ పాయింట్‌లోనో చూపించడు. ఆయన చిత్తం ఈ క్రింది నాలుగు సాధారణ పద్ధతుల ద్వారా మనము కనుగొనగలం.

**1. దేవుని వాక్యం -**

సజీవమైన వాక్యం ద్వారా దేవుని స్వరం అన్ని పరిస్థితులలో మనల్ని నడిపించడం తథ్యం. కేవలం మౌన ధ్యాన సమయంలో మాత్రమే కాక ప్రత్యేక సమయాలను కేటాయించుకొని దేవుని వాక్యంతో గడపడానికి ఆయన సన్నిధిలో ఓపికతో వేచి ఉండడానికి నిశ్చయించుకోవాలి . దేవుని వాక్యం మనలను నడిపించుటకు కావలసిన నియమములు కూడా ఇస్తుంది. (కీర్తన 119:105). దేవుని వాక్యముతో మనకు బాగా పరిచయం ఉండాలి, అర్థం

చేసుకునే జ్ఞానం ఉండాలి. దేవుని ఆత్మ సహాయంతో అనుదినం అయన మాట్లాడిన మాటలను గ్రహించడం సాధారణ శైలి కావాలి. దేవుని వాక్యంలోని కేవలం ఒక వచనం, ఒక మాటపై నిర్ణయానికి రాకూడదు. దేవుడు కొంత కాలంగా మాట్లాడుతుంటే, దాని ద్వారా నిర్ణయాన్ని స్థిరపరచుకోవచ్చు. మౌన ధ్యానంలో, సంఘ ఆరాధనలో, బైబిల్ స్టడిలో ప్రతి సారి అదే విషయం గురించి ప్రభువు మాట్లాడుతుంటే సరియైన నిర్ణయం తీసుకోవచ్చు.

**2. దేవుడు తన ఆత్మ ద్వారా మన హృదయంలో శాంతిని కలుగచేయుట –**

మనలను నడిపించుటకు, సంగతులను తెలియజేయుటకు పరిశుద్ధాత్మ దేవుడు మనకు అనుగ్రహించబడ్డాడు. అయన మనతో కూడా నివసించును, మనలో ఉండును కాబట్టి అయన పై ఆధారపడే అనుభవం కలిగి ఉండాలి. ఇతర విషయాలన్నిటిలో మన ఇష్టానుసారంగా ఉంటూ వివాహం మరియు ఇతర ప్రాముఖ్య విషయాలలో మాత్రం దేవుని ఇష్టం తెలుసుకోవాలంటే అది కష్టమే. దేవునితో సరియైన సంబంధం కలిగి ఉండాలి. ఆయన చిత్తం కొరకు సహనంతో ఎదురుచూడాలి. ఏ విషయం కొరకైతే ప్రార్థిస్తున్నామో అది దేవుని చిత్తమైతే అంతరంగంలో సమాధానం నింపబడుతుంది. మన హృదయంలో సమాధానము నదివలె ప్రవహిస్తుంది. ఆ దిశగా మెల్లనైన ఆయన స్వరం నడిపిస్తుంది. సందిగ్ధం, అయోమయం, భయం ఉండవు. సంతోషం, ఆనందంతో ఒక నిర్ణయం చేయగలిగే శక్తిని దేవుడిస్తాడు. ఉపవాస ప్రార్థనలతో ఆయన సన్నిధిలో కనిపెట్టడం చేయాలి, ఆయన తన సమయంలో తన చిత్తాన్ని వెల్లడిపరుస్తాడు.

**3. పరిస్థితులు –**

పరిస్థితులు అనుకూలింప చేయడం ద్వారా దేవుడు తన చిత్తాన్ని బయలు పరుస్తాడు. ఆందోళన ఉండదు, కానీ బలమైన విశ్వాసము, ధైర్యము ఉంటాయి. అయితే కేవలం పరిస్థితుల అనకూలతపై ఆధార పడకూడదు. కొన్ని సార్లు దేవుని చిత్తానికి వ్యతిరేకంగా వెళ్ళుచున్నప్పుడు కూడా పరిస్థితులు అనుకూలించవచ్చు
ఉదా. యోనా.

కొంత మంది గొప్ప మిషనరీలు కూడా పరిస్థితుల ద్వారానే వారు పని చేయవలసిన స్థలమునకు నడిపించబడ్డారు. డేవిడ్ లివింగ్ స్టన్ మొదటగా చైనాకు వెళ్లి అక్కడ సేవ చేయుటకు వైద్య తర్ఫీదు పొందాలని అనుకున్నాడు. అతడు వెళ్ళుటకు బయలుదేరినప్పుడు ఓపియం యుద్ధం కారణంగా చైనా "మూసివేయబడినది". లండన్ మిషనరీ సొసైటీ వారు వెస్టిండీస్ వెళ్ళమని సలహా ఇచ్చారు. కాని అప్పటికే అక్కడ ఎంతో మంది వైద్యులు ఉన్నారని ఆయనను నిరాకరించారు. చివరకు రాబర్ట్ మోఫ్ఫాట్ అనే గొప్ప మిషనరీ ద్వారా లివింగ్ స్టన్ ఆఫ్రికాకు వెళ్ళాడు.

**4. పెద్దల సలహా –**

ఆలోచన చెప్పు వారు అనేకులు ఉండుట రక్షణకరము. ( సామె 24:6) అనుభవజ్ఞులైన దైవజనుల సలహా తీసుకోవడం మంచిది. మనం ఒంటరి వాళ్ళం కాదు. సహవాసంలో, సంఘంలో మన మేలు కోరే పెద్దలకు విషయం చెప్పి, వారి ప్రార్థన సహకారం, సలహాలు, చేయూత తీసుకోవాలి కాని అంతిమ నిర్ణయం మనమే దేవుని వాక్యపు వెలుగులో తీసుకోవాలి.

**5. ముగింపు –**

మనలో ప్రతి ఒక్కరికి దేవుని చిత్తాన్ని తెలుసుకోవాలని చాలా ఇష్టం, తెలుసుకొనుటకు ప్రయాస పడుతూ ఉంటాము. అయితే ఆయన చిత్తాన్ని పైన తెలిపిన షరతులు పాటించుట వలన చాలా సులభంగా తెలుసుకొనగలము. ప్రతి దశలో మనము తరువాత చేయవలసిన మెట్టు మాత్రమే ఆయన మనకు చూపిస్తాడు. మనము అనుదినము ఆయన మీద ఆధారపడవలెను, ఒక్క అడుగు చూపించినప్పుడు అటువైపే మన అడుగు వేస్తూ ఆయన చిత్తానికి విధేయత చూపుదాం.

EU/EGF విద్యార్థులముగా, గ్రాడ్యుయేట్లుగా మరియు స్టాఫ్ గా ఆయన గొప్ప ప్రణాళికలో మనము పాలిభాగస్తులం అనే విషయాన్ని జ్ఞాపకం చేసుకుందాము. తాను ఎక్కడికి వెళ్ళుచున్నాడో కూడా తెలియకుండా, ప్రతి అడుగులో అబ్రాహాము దేవునికి విధేయత చూపించాడు. దేవుడు అతనిని నిరాశ పరచలేదు. UESIలోని సభ్యులముగా అబ్రాహాము వలె శ్రేష్టమైన దేవుని చిత్తాన్ని తెలుసుకొని దానికి విధేయత చూపి అనేక తరాలకు ఆశీర్వాద కారణముగా ఉందాము. యేసు ప్రభువు వలె నీ చిత్తము సిద్ధించును గాక అని ప్రతి ఒక్కరం జీవిద్దాము.

– సహో. ఇ.జె. మోజెస్, సెక్రెటరీ
టి.యస్. – ఇ.జి.ఎఫ్. వర్కింగ్ కమిటీ తెలంగాణా స్టేట్





# "వివాహం - దేవుని చిత్తం'

"భావనా! అలా ఒంటరిగా కూర్చున్నావేం ? కాసేపు టెర్రస్ మీద తిరుగుదాం ఫ్రెష్‌గా ఉంటుంది" అంటూ విజయ భావన చెయ్యి పట్టుకుని హాస్టల్ టెర్రస్ మీదికి తీసుకెళ్ళింది. ఇద్దరూ మంచి ఫ్రెండ్స్, ఎక్కడికైనా కలిసి వెళ్తుంటారు. మంచి విశ్వాసులు, చదువులో పోటీ పడుతుంటారు. ఫైనల్ ఇయర్ కావడంతో భావన ఇంట్లో పెండ్లి సంబంధాలు చూస్తున్నారు. విశ్వాసిని మాత్రమే చేసుకుంటానని చెప్పినప్పటికీ, ఎలాంటి సంబంధం తెస్తారో అనే ఆలోచనతో ఈ మధ్య పరధ్యానంగా ఉంటోంది.

''అసలు ఎలాంటి లక్షణాలున్న వ్యక్తిని పరిగణించాలి ? ఇదే దేవుని చిత్తం అని ఎలా తెలుస్తుంది? కులాంతర సంబంధం వస్తే ఇంట్లో ఒప్పుకుంటారా ? దేవుని చిత్తం తప్పిపోతే ఏం జరుగుతుంది ?" అంటూ ఒకేసారి ప్రశ్నల వర్షం కురిపించింది భావన. "అబ్బో! చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నావే, దేవుడు ఏదైనా ఆజ్ఞ ఇచ్చినపుడు దానికి లోబడే విషయంలో మనల్ని ఒంటరిగా విడువడు. మనలో ఉన్న పరిశుద్ధాత్మ మనల్ని నడిపిస్తాడు. రేపు రమ్య అక్క ఇంటికి వెళ్ళి ఈ సందేహాలన్నీ తీర్చుకుందాం. ఇప్పుడు కాసేపు ప్రార్థన చేసుకుందాం" అంటూ విజయ ప్రార్థనకు ఉపక్రమించింది.

రెండవరోజు సాయంత్రం రమ్య అక్కకు ఫోన్ చేసి, అక్క రమ్మన్న సమయానికి వాళ్ళింటికి వెళ్ళారు. రమ్య అక్క, పిల్లలిద్దరికీ హోమ్ వర్క్ చేయించి ఆడుకోవడానికి పంపించింది. రమ్య అక్క కాలేజి లెక్చరర్ కావడంతో సాయంత్రం అందుబాటులో ఉంటుంది. వీళ్ళను చూడగానే "హాయ్ ! ఎలా ఉన్నారమ్మా ? చాలా కాలమైంది మనం కలుసుకొని, ముందు వేడిగా టీ త్రాగుదాం. భావనా, నీకిష్టమని పకోడి చేసాను. తింటూ మాట్లాడుకుందాం" అంటూ ఆప్యాయంగా పలుకరించింది. అక్కను చూడగానే స్వంత మనిషిని చూసిన భావం కలుగుతుంది. ఆమె ప్రేమపూరిత పలకరింపు ఎంతో దగ్గరగా అనిపిస్తుంది.

'అక్కా! వివాహం గురించిన కొన్ని అనుమానాలు, భయాలు ఉన్నాయి. మనసు విప్పి మీతో మాట్లాడాలని వచ్చాం' అంటూ విజయ మొదట ప్రారంభించింది. "అవునక్కా, అసలు ఎలాంటి లక్షణాలున్న వ్యక్తిని వివాహం కొరకు పరిగణించాలి" అంది భావన. "మన ప్రశ్నలన్నిటికి దేవుని వాక్యం స్పష్టంగా జవాబిస్తుంది. ఒక అబ్బాయి ఆత్మీయ పరిపక్వత కలిగి వ్యక్తులను గౌరవించే వాడుగా దేవుని భయం కలిగి, నాయకత్వ లక్షణాలను కలిగి, ప్రేమించేవాడుగా ఉండాలి. ఒక స్నేహితునిగా, బాధ్యతలు స్వీకరించే వ్యక్తిగా ఉండాలి. అమ్మాయి అయితే గుణవతిగా, మంచి నడవడి కలిగి సాధువైనట్టి, మృదువైనట్టి లక్షణాలు కలిగి, వినయవతిగా ఉండాలి. అయితే మనల్ని సృష్టించిన దేవునికి, మనకు సరిపోయిన వ్యక్తి ఎవరో బాగా తెలుసు కనుక ఆయన ఏర్పాటు తెలుసుకోవాలనేది ప్రాముఖ్యమైన విషయం. అంతేకాదు ఆయన మనల్ని నడిపిస్తానని అనేక వాగ్దానాలు చేశాడు. మనలో ఆయన చిత్తం చేయాలనే బలమైన కోరిక ఉన్నంత వరకు మనం తప్పిపోము"

"భావనా, ఒకసారి సామెతలు 3:5-6 చదువమ్మా ?" బైబిలు అందించింది రమ్య.

"నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక, నీ పూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును" అంటూ చదివింది భావన.

"అక్కా నాకైతే చదువు అయిపోగానే పెండ్లి చేసుకోవాలని లేదు. ఒక సంవత్సరమైనా ఉద్యోగం చేసి నన్ను నేను సిద్ధపరచుకోవాలని ఉంది. మీరేమంటారు? అంది భావన.

"అవునమ్మా, అది చాలా మంచి ఆలోచన. కొంత డబ్బు పొదుపు చేయడం ద్వారా తల్లిదండ్రుల మీద ఖర్చుల భారం తగ్గుతుంది. అంతే కాదు వివాహానికి ముందస్తు సిద్ధపాటు చాలా అవసరం. ప్రార్థనా పూర్వకంగా మనల్ని మనం విశ్లేషించుకోవాలి. మనలో వెనుకబడిన లక్షణాలను అభివృద్ధి చేసుకుంటూ, మంచి మెంటర్ సహాయంతో, సంఘంలో అనేక విషయాలు నేర్చుకోవాలి. అంటూ రమ్య, భావన ఆలోచనను సమర్థించింది. 'అక్కా, ఈ విషయంలో మాకెవరు సహాయం చేస్తారు? ఎవరు మమ్మల్ని

పట్టించుకుంటారు?' సందేహం వెలిబుచ్చింది విజయ.

'రక్షించబడిన మనకు దేవుడు ఒక పెద్ద కుటుంబాన్నిచ్చాడు. దైవికమైన మధ్యవర్తులను ప్రార్థనాపూర్వకంగా ఎంపిక చేసుకొని, మన పరిస్థితులన్నీ వారికి విపులంగా తెలియపరచాలి. మన ఆలోచనలలో, ప్రణాళికలలో వారి సలహా సంప్రదింపులు మనకెంతో మేలు చేస్తాయి. అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వడానికి ఉపకరిస్తాయి.' అంది రమ్య.

'అక్కా, దేవుని చిత్తం కనుక్కోవడమంటే చాలా కష్టం కదా' అంది భావన. 'మన దేవుడు రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు అయినప్పటికి మనల్ని రక్షించడం కోసం తన ప్రాణాలను బలిగా అర్పించాడు. మనపట్ల ఆయన ప్రేమను వర్ణించలేము. ప్రతిదినం ఆయన మాట్లాడే దేవుడు. క్వయిట్ టైమ్‌లో ఎన్నో విషయాలను మనకు బోధిస్తుంటాడు. అనుదిన జీవితంలో వాక్యానుసారంగా నడిచే వాళ్ళకు, పెండ్లి విషయంలో ఆయన చిత్తాన్ని గ్రహించడం సులువే. ఇది మనకు, దేవునికి మధ్య పెంపొందిన సంబంధంపై ఆధారపడి ఉంటుంది" అంటూ రమ్య వివరించింది.

'అయితే కొంతమందికి వివాహాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయి. ఆ మధ్య ఒక అక్క 'నన్నెవరూ పట్టించుకోవడం లేదు. అని బాధపడటం గమనించాను' అంది విజయ.

'నిజమే, కొంతమందికి కొంత ఆలస్యం జరుగుతుంది. కానీ మనం అనుకున్నట్లుగా దేవుని టైం టేబుల్‌లో ఆలస్యం అనే ప్రస్తావన ఉండదు. ప్రతిదానికి సమయం పడుతుంది. మనుష్యులపైన ఆధారపడటం వల్ల నిరాశ కలుగుతుంది. దేవుని చిత్తంలో దేవుడు ఏర్పరచిన వ్యక్తి, దేవుని సమయం, దేవుని పద్ధతి అనే మూడు అంశాలుంటాయి. పూర్తిగా దేవునిపై ఆధారపడటం నేర్చుకోవాలి. పై రూపమును లక్ష్యపెట్టకూడదు. కుల, ప్రాంత పట్టింపులు ఉండకూడదు. ఈ లోక మర్యాదను అనుసరింపకూడదు. ఆలస్యమని కాదు కానీ ఆయన సమయమింకా రాలేదని ధైర్యంగా ఎదురుచూడాలి' అంటూ స్పష్టతనిచ్చింది రమ్య.

'మేము దేవుని ఏర్పాటును ఎలా గుర్తించగలం? మీరెలా దేవుని చిత్తాన్ని తెలుసుకున్నారు?' అని భావన చాలా ఆసక్తిగా అడిగింది. రమ్య అక్క తన సాక్ష్యం మొదలుపెట్టింది.

'రక్షణ పొందడం, రాబోయే నిత్య నరకాగ్నిని తప్పించుకోవడం ఒక వ్యక్తి జీవితంలో ప్రాముఖ్యమైన విషయం. రెండవది, వివాహంలో సరియైన నిర్ణయం చేయడం. మాది అన్య కుటుంబం కనుక నేను చాలా భయపడ్డాను. ఒక మంచి విశ్వాసిని వివాహం చేసుకొని, ఓపెన్ హోమ్‌గా ఉండాలని ఎంతో ఆశించాను. నా తల్లిదండ్రులు, బంధువులు చాలా మాటలన్నారు. ఉపవాసముండి కన్నీటి ప్రార్థనతో దేవునిపై ఎంతో ఆధారపడ్డాను. ఒక విశ్వాసిని చేసుకుంటే నన్నే కాదు మిమ్మల్ని కూడా ప్రేమించి శ్రద్ధ తీసుకుంటాడని నచ్చచెప్పడానికి ప్రయత్నించాను. కానీ నేను లోకం తెలియని అమాయకురాలినని, ఎవరో నన్ను మోసం చేస్తున్నారంటూ అనుమానించారు. చివరికి పెద్దలిచ్చిన భరోసాతో ఒప్పుకొని వివాహం జరిపించారు. పెద్దలు ఒక విశ్వాసిని గూర్చి ప్రార్థించమని చెప్పారు. అనేక రోజులుగా దేవుని నడిపింపు కొరకు ఎదురు చూసాను. నా క్వయిట్ టైమ్‌లో, సంఘంలోని ప్రసంగాలలో, బైబిల్ స్టడీలలో దేవుడు మాట్లాడుతున్న విషయాలను నోట్సులో వ్రాసుకున్నాను. మొదట చాలా కన్‌ఫ్యూషన్ ఉండేది. దేవుని చిత్తం అవునయితే కాదంటానేమో! కాదంటే అవునంటానేమో అనే భయం వెంటాడేది. క్రమంగా నన్ను నేను సరిచేసుకుంటూ కనిపెట్టినపుడు, అనిర్వచనీయమైన నెమ్మది, సమాధానం నా హృదయంలో నిండింది. అది దేవుని ఏర్పాటు అని రాను రాను స్పష్టమయ్యింది. చివరికి అమ్మ వాళ్ళు ఒప్పుకోవడంతో అంతా సుఖాంతమైంది. ఇప్పుడు వాళ్ళు మా కుటుంబాన్ని చూసి ఎంతో సంతోషిస్తారు. నన్ను తప్పిపోనివ్వని దేవునికెన్నో వందనాలు" అంటూ ముగించింది.

పెండ్లి విషయంలో కొన్ని కోరికలు ఆశలుండడం తప్పా? మీకేది ఇష్టమో అడుగుడి అది మీకు అనుగ్రహింపబడును అని యోహాను 15:7లో ఉంది కదా ! అంది విజయ. "కోరికలు, ఇష్టాలు ఉండడం తప్పు కాదమ్మా. ఈ వాక్యాన్ని పూర్తిగా చూడాలి. 'నాయందు మీరును, మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల' అనే భాగాన్ని వదిలేయకూడదు. ఆయన వాక్యాన్ని ధ్యానిస్తున్నప్పుడు ఆయన ఇష్టాలు మన ఇష్టాలుగా మారతాయి. వాక్యానికి విరుద్ధంగా మనం అడగడం ఉండదు. మరి యేసుక్రీస్తు ప్రభువు కూడా మరణసమయంలో 'తండ్రీ యీ గిన్నె నా యొద్దనుండి తొలగించుటకు నీ చిత్తమైతే తొలగించుము. అయిననూ నా ఇష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక' అని ప్రార్థించాడు" అంటూ

ఎంతో భావగర్భితంగా రమ్య వివరించింది.

అక్కా అసలు దేవుని నడిపింపుకు అవిధేయత చూపితే దేవుడు క్షమిస్తాడు కదా ? అంది భావన. "అవును కానీ మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. అని గలతీ 6:7లో ఉంది. కొంతమంది వారి ఇష్టప్రకారం నిర్ణయాలు చేసుకొని చివరికి దేవుని చిత్తం అని కొన్ని వచనాలు చూపించడం అక్కడక్కడా గమనిస్తున్నాము. ఇది వారిని వారు మోసం చేసుకోవడమే. మన జీవితాలు, నిర్ణయాలు, మన పరిచర్య ఒక దినాన అగ్నిచేత పరీక్షించబడుతుంది. ప్రకృతి సంబంధమైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు. అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి. అవి ఆత్మానుభవము చేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు. దేవుని ప్రణాళికను తప్పిపోయిన 'సంసోను' నుండి ఎంతో నేర్చుకోగలం. చివరికి అన్నీ కోల్పోయాక, సరియైన ప్రార్థన చేసాడు." అంటూ రమ్య వివరించింది.

ఇంతలో 'అక్కా మీరు వంట చేసుకుంటూ మాట్లాడండి. మేం కూరగాయలు కట్ చేస్తాం' అంటూ వంటగదిలోకి రమ్యను వెంబడించారు ఇద్దరూ. "సరేగాని మంచి వంటలు చేయడం నేర్చుకోవాలి మీరు. ఎంత ఉద్యోగం చేసినా భర్తకు, పిల్లలకు రుచికరంగా వంట చేసిపెట్టడం తెలియాలి" అంటూ చిన్నగా నవ్వింది రమ్య.

దేవుని వాక్యంపై పూర్తిగా ఆధారపడాలి. దానితోపాటు మంచి క్రైస్తవ రచయితలు వ్రాసిన పుస్తకాలను కూడా చదవాలి. వారి అనుభవాలతో కూడిన వివరణలు మనకు విలువైన విషయాలను గూర్చిన సరియైన అవగాహన నిస్తాయి. ఈసారి మీరు వచ్చినపుడు కొన్ని బుక్స్ ఇస్తాను. తప్పక చదవండి. మనం కాసేపు ప్రార్థనలో గడుపుదాం అంటూ ముగ్గురు మోకాళ్ళాని ప్రార్థించారు. ఇంతలో 'అక్కా మాతో కొంచెం సేపు ఆడుకోరూ' అంటూ పిల్లలిద్దరూ బయటినుండి రావడంతో ఒక అరగంట వారితో ఆడుకున్న తరువాత తేలికైన మనస్సులతో హాస్టల్‌కు బయల్దేరారు భావన, విజయ.

**–డా. డి. మెర్సీ సుజాత, ఓ.యు.జోన్.**

## CMTC-2019 by UESI-తెలంగాణ

### "గొప్ప అవకాశం "

ఒక గొప్ప క్రైస్తవ నాయకుడిగా ఎదగాలనుకునే విద్యార్థులకు .. ప్రభువు చేత ప్రభావవంతగా కళాశాలలను ప్రభావితం చేయాలనే విద్యార్థులకు .. UESI పరిచర్య పై పట్టు సాధించాలనే విద్యార్థులకు .. అవును CMTC-2019 నిజంగా ఒక గొప్ప అవకాశం .. జారవిడుచుకోవద్దు. మీ వ్యకిగత , పరిచర్య జీవితాలలో ఒక ఉన్నతమైన స్థాయిని పొందుకోవడానికి మీరు తప్పక హాజరుకండి.

**ఎప్పుడు**: 20-May-2019 to 30-May-2019

**ఎక్కడ**: UESI-TS Study Center, Jangampet, Hyderabad.

**ఎవరు**: LT క్యాంపుకు హాజరై, కమిటీ మెంబరుగా ఉంటూ లేదా ఉండబోతూ వుండాలి. ఇది ప్రాధమికంగా తెలంగాణా విద్యార్థులకు అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్ర విద్యార్థుల అప్లికేషన్లు కూడా పరిమిత సంఖ్యలో అంగీకరించ బడుతాయి. కొద్ది మంది గ్రాడ్యుయేట్లు కూడా అనుమతించ బడుతారు.

**రిసోర్స్ పర్సన్స్**: సహో. సుధీర్ గడ్డం, బి. ఎమ్. జొసెఫ్ (మార్కాపురం ), సహో. అనిల్ కుమార్ (వైజాగ్ ), సహోదరి. మంజులా లాజరస్ ,సహో. కోదండ రామ్ మొదలగు వారు.

**రిజిస్ట్రేషన్ ఫీజు**: 1200/-

**అప్లికేషన్:** అప్లికేషన్ మరియు మరిన్ని వివరాలు మన వెబ్ సైటు http://uesits.in లో ఉన్నాయి. అప్లికేషన్ ఆన్ లైన్ లో నింపవచ్చు. అప్లికేషను మాకు చేరుటకు చివరి తేదీ 10-May-2019.

మరిన్ని వివరాలకు: Bro. Bobby 9885893688, Bro. Roy 9399995045

# Invitation for TS COUNCIL (AGM)

To

All the Honorable Members/ Invitees of the **TS COUNCIL (AGM)'19.** UESI-T.S.

**Letter No. UESI-TS/E.C./Secretary/ F. AGM/D.No.9.Date: 11-03-18.**

Sub: UESI-TS. - Invitation for TS COUNCIL (AGM), 2019 to be held on $10^{th}$& $11^{th}$ May, 2019 - Reg.

Ref: UESI-T.S.A.G.M. 2017 Minute No.13.0/2018Dt.$19^{th}$& $20^{th}$ May, 2018.

**Honorable Members,**

Loving greetings in the sweet name of our Model Leader the Lord Jesus Christ!

With reference to the subject cited, the Executive Committee has decided to call for TS COUNCIL (AGM)**, 2019 with the following AGENDA.**

**1. Prayer and Exhortation**
**2. Welcome by President**
**3. Reading and Passing of Previous Minutes**
**4. Matters arising out of Previous Minutes**
**5. S.S.C. Report**
**6. Report by Graduate Member- Regions**
**7. Report by Graduate Member- Departments**
**8. Report by Treasurer**
**9. Report by Secretary**
**10. Report by State Secretary**
**11. Next** TS COUNCIL (AGM) **Dates**
**12. Any other matter with the permission of Chair.**

| | | |
|---|---|---|
| **DATE** | : | $10^{th}$ (5 p.m.) to $11^{th}$ (5 p.m.) May, 2019. |
| **VENUE** | : | T.S. Study Centre, Jinnaram. |
| **THEME** | : | "...These Men were with Jesus" Acts 4:13. |
| **SPEAKER** | : | Mr. J. S. A. Julius, Former President, UESI |
| **Co-ordinator** | : | Mr.Srinivas, Staff (Cell. 8500279978). & Mr. Rajkumar, Staff Co-ordinator (Cell. 9573219180). |
| **Registrations** | : | For Students: Rs.50/- For Grads. : Rs.20 |

-(EU/EGF Committees are requested to support the student delegates as per the need)

This Invitation is extended to the following delegates as per the Article No.X (4) and (5) of the Constitution of UESI-T.S.

**1.** Two Students from each Affiliated EU (Important Committee Members- Preferably one boy & girl)

**2.** One observer from each Functional EU


**3.** The following are eligible to be the members of the TS COUNCIL (AGM) subject to the condition that the number of graduate members including staff workers should not exceed 50% of the number of student members.

**a.** All the District Co-ordinators **b.** All the Regional Co-ordinators
**c.** All the Dept. Secretaries **d.** All the SDC Members
**e.** All the Staff Workers **f.** All the TSEGF Working Committee Members
**g.** All the EC Members (Elected and Co-opted Members of the EC)
**h**. One representative from each affiliated EGF

**4.** Five Nominees of the EC from among the EU/EGF members.

Hence, you are requested to attend this COUNCIL'19 prayerfully. Looking forward to a time of fellowship and blessed business to build the Students' Kingdom.

Your Servant for Christ



A.JustinAnand Raj, Secretary- Executive Committee.




# ఆయన జత పనివానిగా.....

నా పేరు సి.హెచ్. చిన్న నాగరాజు. కర్నూలు జిల్లాలోని భానుముక్కల అనే గ్రామంలో నేను జన్మించాను. మా కుటుంబంలో నేను, అన్నయ్య, అక్క మా తల్లిదండ్రులతో కలిసి ఉండేవారము. మా తల్లిదండ్రులు రోజువారీ కార్మికులు.

2006వ సం॥లో అనంతపూర్‌లో జరిగిన ఒక డి.టి. క్యాంపు నందు యేసు క్రీస్తును నా సొంత రక్షకునిగా అంగీకరించాను. నేను ఆచార క్రైస్తవ కుటుంబంలో జన్మించడం వలన చిన్నతనం నుండి స్థానిక సంఘానికి అలవాటుగా వెళ్ళేవాడిని. కానీ నా జీవితంలో పొగత్రాగడం, సినిమాలు చూడడం, ఆడపిల్లలను ఏడిపించడం వంటి చెడు అలవాట్లు ఉండేవి. తరగతిలో ఉపాధ్యాయునికి లోబడేవాడిని కాదు. పాఠాలను వినేవాడిని కూడా కాదు. ఇంటిలో తల్లిదండ్రులను వ్యతిరేకించేవాడిని. నేను హాస్టల్‌లో ఉంటూ చదువుకొనేవాడిని. నా తల్లి నా కోసం ప్రతిదినం కన్నీటితో ప్రార్థిస్తూ ఉండేది. 10వ తరగతిలో నేను మంచి మార్కులతో పాస్ అయినాను. కానీ ఇంటర్మీడియేట్‌లో మూడు సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యాను. చదువు మానివేసి ఒక సంవత్సరము పాటు గేదెను మేపడానికి వెళ్ళాను.

ఈ పరిస్థితులలో ఒక ఇయు విద్యార్థి 2006 సం॥లో డి.టి. క్యాంపుకు ఆహ్వానించాడు. యోహాను సువార్త 15వ అధ్యాయం ద్వారా దేవుడు నాతో మాట్లాడినాడు. నేను మారు మనస్సు పొంది రక్షింపబడ్డాను.

కొన్ని రోజుల తర్వాత ఇంటికి వెళ్ళిన నాలో కల్గిన మార్పుచూచి ఆశ్చర్యపడ్డారు. ఇయు క్యాంపు ద్వారా ప్రార్థించడం, దేవునిపై ఆధారపడటం, చదువులో రాణించడం మొదలగు విషయాలను నేర్చుకున్నాను. గ్రాడ్యుయేట్లయిన సహెూ. జాన్ విక్టర్, సహెూ. పి.సి. జాషువా, సహెూ. రవికిరణ్ కుటుంబాలు వారి మాదిరి జీవితాల ద్వారా ఆకర్షింపబడి అనేక విషయాలను నేర్చుకున్నాను. కర్నూలు నందు బియస్సీ డిగ్రీ చదువుతున్నప్పుడు యల్.టి. క్యాంపు నందు సేవకత్వంతో కూడిన నాయకత్వాన్ని అభ్యసించాను.

2009వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా పూర్తి కాల సేవ గూర్చి దేవుడు నాతో మాట్లాడాడు. ట్రైకాన్ 2009లో నేను నా జీవితమును పూర్తికాల పరిచర్యకు సమర్పించుకున్నాను. చదువు పూర్తయిన తర్వాత వెళ్దామనుకున్న నాతో స్పైకాన్ 2013లో ఎజ్రా 7:10 ద్వారా స్పష్టంగా దేవుడు మాట్లాడాడు. అప్పుడు నేను యం.యస్సీ చదువుచున్నాను. 2014వ సంవత్సరంలో నేను బి.యిడి చదువుతున్నప్పుడు తిరిగి దేవుడు నాతో మాట్లాడాడు. తరువాత డి.యస్సీ పరీక్షకు కోచింగ్‌కు వెళ్ళిన సమయంలో పరిశుద్ధాత్ముడు నన్ను ప్రోత్సాహించగా అంగీకరిస్తూ లేచినిబడ్డాను. అప్పటి నుండి పూర్తికాల పరిచర్య విషయంలో ఆయన చిత్తం కోసం ప్రార్థించడం ప్రారంభించాను.

నా సహెూదరునితో, స్థానిక సంఘకాపరితో నా తీర్మానం గూర్చి తెలియజేసాను. మంచి ఉద్యోగం వచ్చిన తరువాత పూర్తి కాల సేవకు వెళ్ళవచ్చని అన్నయ్య చెప్పగా, సంఘ పరిచర్యకు మా స్థానిక సంఘకాపరి ప్రోత్సాహించారు. సీనియర్ గ్రాడ్యుయేట్ అయిన సహెూ. విక్రమ్ వర్ధన్ గారిని కలిసి నా భారాన్ని పంచుకోగా ఇయులో పుట్టి పెరిగిన నీవు విద్యార్థి పరిచర్యను గూర్చి ఆలోచించడం ఉత్తమమని సలహా యిచ్చారు.

ఇంటికి తిరిగి వచ్చి కన్నీటితో ప్రార్థించగా యెషయా 41:8-10, 43:1, 44 మరియు 45 ద్వారా నన్ను ఆదరించాడు. నన్ను పిలవడంలో ఆయన ఉద్ధేశానికి, ఆయన చిత్తానికి లోబడడానికి పూర్తిగా సిద్ధపడ్డాను.

ఆశ్చర్యకరంగా దేవుడు హైదరాబాద్‌లోని నాచారం జోన్‌కు తీసుకొనివచ్చాడు. ఆ సమయంలో మా సంఘకాపరి సంఘ పరిచర్య నిమిత్తం తిరిగి పిలిచాడు. నేను సందిగ్ధంలో పడిపోయాను. తిరగి వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాను. తలవని తలంపుగా కర్నూలుకు ప్రయాణమైపోతున్న క్రిష్ణయ్య గారు బస్‌స్టాండ్‌లో కలిసారు. నా పరిస్థితి వివరంగా తెలియజేశాను. క్రిష్ణయ్య గారు నన్ను ఎంతగానో ప్రోత్సాహించారు. విద్యార్థి పరిచర్యను ఎంపిక చేసుకోవడానికి తీర్మానించుకున్నాను. నాచారం జోన్‌లో టి.బి. ఫ్రాంక్లిన్, సహెూ. అమర్, మధు అన్న, సహెూ. ప్రసాద్ కుటుంబాల ద్వారా, కిరణ్ క్రాంతి, యాకోబ్‌ల సహవాసంలో ఆత్మీయంగా ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ప్రాముఖ్యంగా ఫ్రాంక్లిన్ అన్న, లీన అక్క అనేక విషయాలలో నాకు దిశనిర్ధేశం చేసారు.

ట్రైకాన్ 2017లో దేవుని పరిచర్యకై త్యాగం చేయవలసిన వాటిని గూర్చి దేవుడు స్పష్టముగా మాట్లాడినప్పుడు సంపూర్ణంగా నన్ను నేను ఆయన పాదాల వద్ద సమర్పించుకున్నాను. నా పిలుపు, నా సేవ గూర్చి స్పష్టతను దేవుడు ఇచ్చాడు. 2 రాజులు 22:2 దేవుడు మాట్లాడినప్పుడు సహెూ. సుధీర్ కుమార్, స్టేట్ సెక్రటరీ గారి వద్దకు వెళ్ళి విద్యార్థి పరిచర్యకు దేవుడు నన్ను నడిపిన విధానాన్ని వివరించి యుఇయస్ఐ-టియస్ నందు జనవరి 2017 చివరి వారంలో విద్యార్థుల మధ్య పనిచేయుటకు స్టాఫ్ కోఆర్డినేటర్‌గా జాయిన్ అయ్యాను. నమ్మకంగా దేవుని పని చేయుటకు నా కోసం ప్రార్థించండి.

**- సహెూ. సి.హెచ్. చిన్న నాగరాజు, వికారాబాద్.**

# Book Review

- Library

**BOOK TITLE :** "FINDING GOD'S WILL IN SPIRITUALLY DECEPTIVE TIME"

**AUTHOR :** Neil T. Anderson, President emeritus of Freedom in Christ Ministry, is a much sought after speaker on Christ centered living, best-selling author of books 'The Bondage Breaker' and 'Daily in Christ', as well as co-author of 'Breaking the Bondage of Legalism'.

He wrote many other books also- Victory over the darkness, Find hope again, Beginners guide to spiritual warfare, Russo steps to freedom, Getting anger under control, Christ centered marriage, Praying by the power of Spirit and many more.

| | | |
|---|---|---|
| **No. of pages** | : | 144 |
| **PUBLISHERS** | : | Harvest house publishers, Eugene, Oregon. |
| **Cost paperback** | : | 992/- |
| **Kindle edition** | : | 677/- |

**INTRODUCTION :** Many books are available on finding God's will, but it was introduced in a very special way with the Title ''Finding God's will in spiritually deceptive time''. It

is a part of the bondage breaker series which contains ten chapters in two parts.

**SUMMARY OF BOOK:** This book explains the counterfeit to the real, balancing reason with intuition, how deceiving spirit works, how people are paying attention to deceiving spirits, false prophets and false teachers, how eastern religions have had a huge impact on western culture with religious philosophies, alternative spiritualities and meditation techniques.

Seven common methods to seeking God's guidance, ten keys to wise decision making, how can we use our sanctified common sense and especially has questions after every chapter for review and discussion.

**CONCLUSION:** When I was reading this book, I felt it's like eating cool cake. Author Neil leads his readers to the word of God and digs out truth on specific issues. Truth that will build us, help and give freedom in life. As we allow our mind to be renewed by the scripture, we will gain confidence in our identity and live in freedom of Christ. I strongly recommend every desirable believer to read this book to know God's will and do God's will. This book is a blessing and worthy to think in the line of scriptures. May

God help you to read and be blessed.

- **N.MOHAN**, **N.T.** REGIONAL STAFF
KARIMNAGAR



# మార్చి 2019 ప్రార్థనాంశాలు

**"…. ఆయన నీ మొఱ్ఱ విని నిశ్చయముగా నిన్ను కరుణించును, ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిచ్చును." - యెషయా 30:19**

**నార్త్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ - సహో॥ జీవరత్నం
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఆదిలాబాద్ - సహో॥ లూథర్ కింగ్
కరీంనగర్ - సహో॥ శ్రీనివాస రావు
స్టాఫ్ - సహో॥, ఎన్. మోహన్, కరీంనగర్
సహో॥ బి. చంద్రం, ఆదిలాబాద్

**జమ్మికుంట :**

నూతన కాంటాక్ట్స్ బట్టి స్తుతిస్తూ, ఓపెన్ హోమ్, యంగ్ గ్రాడ్యుయేట్స్ మరియు రెగ్యులర్ బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

**చెన్నూరు :**

ధీరజ్‌పాల్ మరియు గ్రేస్ వేరోనిక లకు వచ్చిన స్మార్ట్ కిడ్ అవార్డ్‌ని బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు (రవితేజ, శ్రవణ్, శేఖర్, రమేష్, సంపత్, స్వప్న, పుష్ప (ఇంటర్) శివ శేఖర్, కనక లక్ష్మి, రాజ్ కుమార్, అజయ్ (10వ తరగతి), ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**ఆసిఫాబాద్ :**

న్యూ కాంటాక్ట్స్ కొరకు, బిబియస్ కొనసాగునట్లు, విశ్వాస విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు పొందునట్లు ప్రార్థించండి.

**ఉట్నూరు :**

డిటి క్యాంప్‌కు అటెండ్ అయిన విద్యార్థులను బట్టి స్తుతించండి.

పరీక్షలకు సిద్ధపడుచున్న బ్రదర్ మోజెస్ కొరకు, అతని ఆరోగ్యం కొరకు, బ్రదర్ ఎలీషా వివాహం మరియు సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి.

**జన్నారం :**

పరిచర్యలో చురుకుగా పాల్గొంటున్న బ్రదర్ సదానందం కుటుంబం, స్పైకాన్‌కు అటెండ్ అయిన 2 కుటుంబాలకై స్తుతించండి.

టెన్త్ ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థుల కొరకు, ఎస్.ఐ మెయిన్స్ సెలక్షన్‌కు సిద్ధపడుచున్న సిస్టర్ శారద కొరకు ప్రార్థించండి.

**అదిలాబాద్ :**

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్ మరియు బిబియస్ బట్టి స్తుతించండి.

డయాబెటిస్‌తో బాధపడుతున్న బ్రదర్ జయపాల్ స్వస్థత కొరకు, స్టూడెంట్స్ రెగ్యులర్‌గా క్వయిట్ టైం చేసుకొనునట్లు ప్రార్థించండి.

**కరీంనగర్ :**

జె.యన్.టి.యు మంథనిలో క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, జగిత్యాల మరియు వేములవాడ స్టార్ట్ అయిన ప్రేయర్ సెల్స్ బట్టి స్తుతించండి.

జగిత్యాల మరియు వేములవాడలో బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు, కొండగట్టులో బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు, సిరిసిల్ల పెద్దపల్లి లో స్టూడెంట్స్ బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు మరియు రెగ్యులర్ ఇజియఫ్ కొరకు ప్రార్థించండి.

**భైంసా :**

దేవుడు మన ప్రార్థనలకు జవాబుగా సిస్టర్ సరిత, సింగిల్ గ్రాడ్యుయేట్ జాబ్ నిమిత్తం, భైంసాకు తెచ్చినందుకై స్తుతించండి.

బైబిల్ స్టడీ స్టార్ట్ చేయుటకు న్యూ కాంటాక్ట్స్ కొరకు, వశిష్ట జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్ చదువుతున్న బ్రదర్ సంతోష్ కొరకు, గ్రాడ్యుయేట్ కుటుంబం కొరకు ప్రార్థించండి.

**ముధోల్ :**

బ్రదర్ విజయ్ ఈ ప్రదేశంలో ప్రభువుకు సాక్షిగా ఉండుటను బట్టి, న్యూ కాంటాక్ట్స్ కొరకు, గ్రాడ్యుయేట్ కుటుంబం కొరకు ప్రార్థించండి.

**మంచిర్యాల :**

2 బాయ్స్ హాస్టల్స్‌లో జరిగిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్స్, క్రమంగా జరుగుచున్న గర్ల్స్ బైబిల్ స్టడీస్, ప్రార్థనా దినాన్ని కలిగి ఉండుటను బట్టి స్తుతించండి.

న్యూ కాంటాక్ట్స్ కొరకు, బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, ఎంపిసి సెల్స్ కొరకు, విద్యార్థుల పరీక్షల సిద్ధపాటు కొరకు, స్టూడెంట్స్ ఆత్మీయంగా బలపడటానికి నూతన ప్రోగ్రామ్స్ నిర్వహించుటకై ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ సునీల్ సుభాస్కర్

డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్

నిజామాబాద్ – సహో॥ జి. మహారాజ్

మెదక్ – సహో॥ నరేందర్

స్టాఫ్ – సహో॥ కె. రవి కుమార్, కామారెడ్డి

సహో॥ సి. హెచ్. ప్రభాకర్, సంగారెడ్డి

**సంగారెడ్డి :**

క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, దేవుని కృపలో బ్రదర్ రాజురెడ్డి తల్లిగారి గుండె ఆపరేషన్ విజయవంతంగా జరిగినందులకు, స్టేట్ స్టూడెంట్ కాన్ఫరెన్స్‌కు అటెండ్ అయిన 7గురు విద్యార్థులు, బ్రదర్ నాగిరెడ్డి మరియు బ్రదర్ రాజు రెడ్డి తల్లిగారికి విజయవంతంగా జరిగిన 'పిబిఎమ్వి హీట్ సర్జరీ' బట్టి స్తుతించండి.

క్రమమైన ఎం.పి.సి.లు, నూతన కమిటి, బ్రదర్ ప్రభాకర్ స్టాఫ్ కుటుంబం (ఆరోగ్యం, ప్రయాణాలలో మరియు చీకటి శక్తుల నుండి కాపుదల), సీనియర్ స్టూడెంట్స్ పరిచర్యలో బాధ్యతతో యాక్టివ్‌గా ఇన్వాల్వ్ అగునట్లు, తార క్యాంపస్‌లో రిస్టార్ట్ అయిన బైబిల్ స్టడీస్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్లు (బ్ర. సుధీర్, బ్ర.వీరేశం, బ్ర.కుమార్, బ్ర.రాజు మరియు సిస్టర్ మమత) వివాహం కొరకు, ఫిబ్రవరి మరియు మార్చి నెలలో జరుగు కానిస్టేబుల్ ఈవెంట్, ఈశ్వరమ్మ గారు త్వరగా కోలుకొనునట్లు ప్రార్థించండి.

**పఠాన్ చెరువు :**

స్టేట్ మరియు నేషనల్ కు ఇయు, ఇజియఫ్‌ల కాంట్రిబ్యూషన్, బ్రదర్ అనిల్‌కు డిగ్రీ 2వ సంవత్సరం మొదటి సెమిస్టర్‌లో 7.8 సాధించుటను బట్టి స్తుతించండి.

బిఎడ్ పరీక్షలకు సిద్ధపడుచున్న బ్రదర్ ప్రమీల్ మరియు అతని భార్య కొరకు, నూతన కమిటీ మరియు వార్షిక ప్రణాళిక, తన మామ గారిని కోల్పోయిన బ్రదర్ సుదర్శన్ కుటుంబం యొక్క ఆదరణ, గీతం యూనివర్శిటీ నందు పరిచర్య ప్రారంభం అగునట్లు, బ్రదర్ రాజు వివాహం కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్ :**

ఆత్మీయంగా స్థిరపడినందులకు స్తుతించండి.

ఏప్రిల్ 7 నుండి జరుగు ఎమ్మెస్సీ 4వ సెమిస్టర్ పరీక్షలు, సిస్టర్ నమ్రత ఇంటర్ పరీక్షలు, ఆరోగ్యం, బ్రదర్ నరేశ్ 4వ ఫైనల్ బిటెక్ పరీక్షల కొరకు, బ్రదర్ రమణ తల్లిగారి రక్షణ మరియు ఆరోగ్యం, సిస్టర్ మాధవి జాబ్ మరియు ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**నిర్మల్ :**

సారాంగాపూర్‌లో బాయ్స్ మరియు గర్ల్స్‌కు జరుగుచున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

నిర్మల్ టౌన్‌లో న్యూ కాంటాక్ట్స్ కొరకు, ఇబియస్ కొనసాగునట్లు, క్రమమైన ఇజియఫ్ కొరకు ప్రార్థించండి.

**ఈస్ట్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. రామకృష్ణ

డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్

ఖమ్మం – సహో॥ దయాకర్

వరంగల్ – సహో॥ అనీల్

స్టాఫ్ – సహో॥ రాజేష్ దాసరి

స్టాఫ్ కోఆర్డినేటర్ – సహో॥ ఎల్. శ్రీధర్

**వరంగల్ :**

స్టేట్ స్టూడెంట్ కాన్ఫరెన్స్, ఫాస్టింగ్ ప్రేయర్ మరియు మిషన్ రిట్రీట్‌లలో దేవుని సహాయం బట్టి స్తుతించండి.

స్టాఫ్ కుటుంబం వారి ప్రయాణాలు, ట్రైసిటీస్‌లోని అన్ రీచ్డ్ కాలేజీలు, గ్రాడ్యుయేట్ల ఆరోగ్యం, వారి పిల్లల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, జాబ్స్, అల్సర్ పెయిన్‌తో బాధపడుతున్న బ్రదర్ రజనీకాంత్ కొరకు, ఇయు విద్యార్థులందరి చదువులు మరియు ఆత్మీయ ఎదుగుదల, ఫిబ్రవరి 4 మరియు 21న జరుగనున్న పిక్నిక్ మరియు వ్యాలిడెక్టరీ ప్రోగ్రాంల కొరకు, రానున్న కమిటీ ప్లానింగ్ కొరకు ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ –

సహో॥ బి. ఎన్. శ్రీనివాస రావు

డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్

హైదరాబాద్ – సహో॥ వై. సత్యవేలు

రంగారెడ్డి – సహో॥ శ్రీకాంత్

స్టాఫ్ – సహో॥ కె. గాబ్రీయేల్, హైదరాబాద్

సహో॥ జి. సందీప్, రంగారెడ్డి

స్టాఫ్ కోఆర్డినేటర్ సహో॥ నాగరాజు, వికారాబాద్

స్టాఫ్ కోఆర్డినేటర్ సహోదరి. ఎలిజబెత్‌సాలోమోన్

గ్రాడ్యుయేట్ హెల్పర్–సహోదరి స్వప్న, హైదరాబాద్

గ్రాడ్యుయేట్ హెల్పర్–సహో॥ కృపారావు, రంగారెడ్డి

గ్రాడ్యుయేట్ హెల్పర్–సహోదరి క్రాంతి, హైదరాబాద్

స్టాఫ్ కో–ఆర్డినేటర్ – సహో. రాజ్ కుమార్, హైదరాబాద్

**బిహెచ్ఇఎల్ జోన్ :**

సహో. సాలుబాబు, విజయ కుటుంబానికి దేవుడిచ్చిన పాపను బట్టి, స్టేట్ స్టూండెట్ కాన్ఫరెన్స్‌కు హాజరయిన విద్యార్థుల నిమిత్తం దేవుని స్తుతించండి.

ప్రెయర్‌సెల్స్, బి.బి.యస్., మైక్రోప్రేయర్ సెల్స్ అర్థవంతంగా జరుగునట్లు, ప్రేయర్ వాక్స్ క్రమంగా జరుగునట్లు, బీరంగూడలో నూతన బైబిల్ స్టడీ ప్రారంభించుటకు, తండ్రిని కోల్పోయిన మణికంఠ ఆదరణ కోసం, న్యూ ఎం.ఐ.జి, అమీన్‌పూర్ బైబిల్ స్టడీస్ కోసం ప్రార్థించండి.

**నాచారం :**

దేవుడు నాచారం జోన్ కుటుంబాలను, సింగిల్స్‌ను క్షేమంగా ఉంచిన విధానం బట్టి స్తుతించండి.

న్యూ కాంటాక్ట్స్ ఇన్ ప్రీమియర్ ఇన్సిట్యూట్స్ (ఐ.ఐ.సి.టి, సి.సి.ఎం.బి, యెస్.జి.ఆర్.ఐ) మరియు హబ్సిగూడలోని 18 న్యూ కాంటాక్ట్స్ కాలేజీస్, హెచ్.ఎం.టి నగర్ లోని న్యూ కాంటాక్ట్స్, గర్ల్స్ హాస్టల్‌లో ఇ.బి.ఎస్. కొరకు, హెచ్.ఎం.టి నగర్ లోని బి.బి.యెస్, దుర్గా నగర్ బి.బి.యెస్, ఇ.బి.యస్, ఇ.జి.ఎఫ్ లు క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**ఐడిపిఎల్ :**

బ్రదర్ యేసుబాబు మరియు సిస్టర్ మహాలక్ష్మి లకు దేవుడు అనుగ్రహించిన పాపను బట్టి, బిటెక్ మరియు డిగ్రీ స్టూడెంట్స్‌కు దేవుడు ఇచ్చిన మంచి ఫలితాలు, 26న జరిగిన మిషన్స్ రిట్రీట్, బ్రదర్ రాజాకు దేవుడు అనుగ్రహించిన ఉద్యోగం గురించి స్తుతించండి.

సిఐటిడిలో, గాజులరామారం మరియు బహదూర్ పల్లి బాయ్స్ హాస్టల్స్‌లో క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, అర్ధవంతమైన ఎంపిసిలు, బైబిల్ స్టడీస్ మరియు అందరి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**విద్యానగర్ :**

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, ఇబియస్ మరియు స్టూడెంట్స్ కాన్ఫెరెన్స్‌కి అటెండ్ అయిన 5గురు విద్యార్థులను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు జాబ్ కొరకు, అందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు, బ్రదర్ డేవిడ్ మరియు భీమేష్‌ల జాబ్ రెగ్యులేషన్, బ్రదర్ అమర్, బ్రదర్ డెన్నిస్ మరియు సిస్టర్ క్యూటీ ఎగ్జామ్స్ కొరకు, డిటి క్యాంప్ కొరకు డెలిగేట్స్ యొక్క సిద్ధపాటు కొరకు ప్రార్థించండి.

**హైటెక్ సిటీ :**

పరిచర్యలో దేవుని సహాయము, వెలాసిటి కాలేజీలో సిస్టర్ గ్రేస్ ద్వారా దేవుడు ద్వారాలు తెరిచినందులకు, ఫాలోఅప్ ప్రోగ్రామ్స్ బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్ కుటుంబం యాడ్ అగునట్లు, యంగ్ గ్రాడ్యుయేట్స్ యాక్టివ్‌గా ఇన్వాల్వ్ అగునట్లు, ఇబియస్ 2/2 ప్రారంభించునట్లు, ప్రేయర్ వాక్స్, ఫాస్టింగ్ ప్రేయర్స్ క్రమంగా జరుగునట్లు, ఇజియఫ్ నెలవారి కాంట్రిబ్యూషన్ కొరకు, అక్కడ ఉన్న కాలేజీలను (నిష్ఠి, శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ, ఫైన్ ఆర్ట్స్, వెలాసిటీ మరియు ఇతర కార్పోరేట్) రీచ్ అగునట్లు ప్రార్థించండి.

**సనత్‌నగర్ :**

ఫిబ్రవరి 17న జరిగిన బిలీవర్స్ రిట్రీట్, బ్రదర్ మధుకు అనుగ్రహించిన జాబ్‌ని బట్టి స్తుతించండి.

బ్రదర్ రామకృష్ణ, బ్రదర్ అశోక్‌ల జాబ్ కొరకు, వాలెడిక్టరీ, మార్చి నెలలో స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు, అందరి క్వయిట్ టైం మరియు అర్థవంతమైన ప్రార్థనా జీవితం కొరకు, దర్శనం కలిగి పనిచేయునట్లు, ప్రేయర్ వాక్స్‌కు గ్రాడ్యుయేట్లు అందరూ అటెండ్ అగునట్లు, నేచర్ క్యూర్ బాయ్స్ హాస్టల్ బైబిల్ స్టడీ క్రమంగా జరుగునట్లు, గర్ల్స్ బైబిల్ స్టడీ రీస్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**హెచ్.సి.యు జోన్ :**

జరిగిన ఇవాంజలిస్టిక్ రిట్రీట్, క్రిస్మస్ ఫాలోఅప్ మరియు డిటి క్యాంప్ ప్లానింగ్ బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ అందరూ దేవునిలో ఎదుగునట్లు, ఇవాంజలిజం చేయాలనే భారం కొరకు, పిక్నిక్, మిషన్స్ ప్రోగ్రాం, కంబైండ్ గాదరింగ్‌ల కొరకు, గర్ల్స్ మినిస్ట్రీ మరియు అవుట్ రీచ్ మినిస్ట్రీ, స్టూడెంట్స్ మరియు స్కాలర్స్ ఎగ్జామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**ఓయు జోన్ :**

బ్రదర్ ప్రశాంత్‌కు విజయవంతంగా జరిగిన ఆపరేషన్ బట్టి, పంచాయతీ సెక్రటరీలుగా ఎంపిక అయిన బ్ర.ప్రమోద్, బ్ర.నాగరాజు, బ్ర.ప్రభాకర్, బ్ర.వెంకట్ కొరకు, సిస్టర్ పద్మ దయాకర్‌కు వచ్చిన ఉమెన్ సైంటిస్ట్ అవార్డ్ బట్టి స్తుతించండి.

ప్రశాంత్ ఆరోగ్యం రికవరీ కొరకు, మార్చి నెలలో జరుగనున్న ఇసి మరియు డిటి కాంప్‌ల కొరకు, న్యూ కమిటీ కొరకు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ జాబ్స్ మరియు ఆత్మీయ ఎదుగుదల కొరకు, బ్రదర్ శంకర్, సిస్టర్ కల్పన, సిస్టర్ స్వప్న వివాహం కొరకు, టెన్త్ మరియు ఇంటర్ చదువుచున్న గ్రాడ్యుయేట్స్ చిల్డ్రన్ ఎగ్జామ్స్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ జాబ్స్ మరియు వివాహం కొరకు ప్రార్థించండి.

**కోఠి జోన్ :**

సిస్టర్ ఎలిజబెత్‌కు అనుగ్రహించిన సుఖప్రసవం, సిస్టర్ అమల మంచి ఆరోగ్యం, రెగ్యులర్‌గా జరుగుచున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

కోఠి ఉమెన్స్ కళాశాలలో రెగ్యులర్‌గా జరుగు బైబిల్ స్టడీస్ కొరకు, బ్రదర్ శ్యాం ప్రసాద్ యుఎస్ ప్రయాణం

కొరకు, కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కొరకు, గేట్ ఎగ్జాం రాసిన విద్యార్థుల కొరకు, అప్ కమింగ్ వాలెడిక్టరీ ప్రోగ్రాం కొరకు ప్రార్థించండి.

**మోతీనగర్ :**

గర్ల్స్ ఫాలోఅప్ ప్రోగ్రాం, ఆయుర్వేదిక్ ఫ్రెషర్స్ కాంటాక్ట్స్, ఆయుర్వేదిక్ స్టూడెంట్స్ రిజల్ట్స్ బట్టి స్తుతించండి.

ఎక్సలెన్స్ ఇన్ స్టడీస్ ప్రోగ్రాం కొరకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, స్టూడెంట్ కమిటీ కొరకు, జోన్‌లోని అన్ని కాలేజీలను రీచ్ అగునట్లు, మార్చిలో జరుగనున్న వాలెడిక్టరీ ప్రోగ్రాం కొరకు ప్రార్థించండి.

**ఎల్.బి నగర్ :**

జరిగిన మిషన్స్ రిట్రీట్, బిబియస్, సీనియర్ అడ్వయిజర్ కుటుంబం బ్రదర్ శశికిరణ్, సిస్టర్ ప్రియలకు దేవుడు అనుగ్రహించిన బాబును బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల మరియు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, ఇబియస్ మరియు ఎంపిసిల కొరకు, దేవుని చిత్తంలో సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహాల కొరకు ప్రార్థించండి.

జమ్మూ, కాశ్మీర్ మరియు ఇండియన్ ఆర్మీ కొరకు, ఇండియా పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాల నిమిత్తం ప్రార్థించండి.

**దిల్‌షుక్ నగర్ :**

క్రమంగా, అర్థవంతంగా జరుగుచున్న ఇజియఫ్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

సిస్టర్స్‌కు రెగ్యులర్ బైబిల్ స్టడీస్, ఎంపిసిలు, అప్‌కమింగ్ ప్రోగ్రామ్స్, బ్రదర్ రాజకుమార్, స్టాఫ్ కో ఆర్డినేటర్ పరిచర్య మరియు ప్రయాణాలలో భద్రత, ఐడియల్, స్ఫూర్తి, చైతన్య కాలేజీలు రీచ్ అగునట్లు, బ్రదర్ నరేష్ ఆత్మీయ ఎదుగుదల మరియు వివాహం, సిస్టర్ దయామణి మరియు బ్రదర్ అజయ్ ఫైనాన్షియల్ ప్రాబ్లం కొరకు, బ్రదర్ సత్యపాల్ తల్లిగారి ఆరోగ్యం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు జాబ్ కొరకు, ఓపెన్ హోమ్స్, మలక్‌పేటలో గర్ల్స్ మినిస్ట్రీ కొరకు, గ్రాడ్యుయేట్ కుటుంబాల నిమిత్తం ప్రార్థించండి.

**ఘట్‌కేసర్ :**

మేడుపల్లిలో స్టార్ట్ అయిన గర్ల్స్ ఇబియస్, స్టేట్ స్టూడెంట్ కాన్ఫరెన్స్‌కు అటెండ్ అయిన గుల్షన్, మహేష్, జాషువా మరియు దివ్యమణి, ఇడబ్ల్యు కాలనీలో జరుగుచున్న ఇబియస్, జరిగిన ఇసి క్యాంప్‌లకై స్తుతించండి.

స్టూడెంట్ ఎగ్జామ్స్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ కెరీర్, క్రమమైన మరియు అర్థవంతమైన బైబిల్ స్టడీస్, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ పిక్నిక్, మిషన్స్ రిట్రీట్ మరియు వాలెడిక్టరీ, గర్ల్స్ మినిస్ట్రీ ఇంప్రూవ్ అగునట్లు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. సుందర్ రాజ్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ –
నల్గొండ– సహో॥ రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో॥ విజయ్ కుమార్
స్టాఫ్ – సహో॥ ఓబులేసు, మహబూబ్‌నగర్, సహో॥ యస్. శ్రీనివాస్, నల్గొండ.

**మిర్యాలగూడ :**

స్ప్రికాన్ కు అటెండ్ అయిన 8మంది డెలిగేట్స్, పరిచర్యలో దేవుని సహాయాన్ని బట్టి స్తుతించండి.

అర్థవంతమైన బైబిల్ స్టడీస్ మరియు ఎంపిసి ల కొరకు బ్రదర్ లోకేష్ ఆరోగ్యం కొరకు, బ్రదర్ కార్తీక్ బ్యాంక్ జాబ్ ప్రిపరేషన్, ఆంటీ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**జడ్చర్ల :**

స్టూడెంట్ కాన్ఫరెన్స్‌కు అటెండ్ అయిన డెలిగేట్స్, సెమిస్టర్ లో మంచి ఫలితాలు, మిషన్స్ రిట్రీట్ మరియు వాలడిక్టరీ బట్టి స్తుతించండి.

స్టడీస్‌లో ఇయు విద్యార్థులు రాణించునట్లు, వారి ఆరోగ్యం, గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకు, ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుచున్న బ్రదర్ షాలేం శ్యామ్, పదవ తరగతి చదువుచున్న సిస్టర్ శాంతి పరీక్షల ప్రిపరేషన్ కొరకు, అర్థవంతమైన ఎంపిసిలు, క్రమంగా పరిచర్యకు కాంట్రిబ్యూషన్ పంపునట్లు, బ్రదర్ మోహన్ నూతన గృహ నిర్మాణము కొరకు, స్టూడెంట్స్ బైబిల్ స్టడీస్ కు రెగ్యులర్‌గా అటెండ్ అగునట్లు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ బ్రదర్ సతీష్, బ్రదర్ జాషువా ఉన్నత విద్య కొరకు ప్రార్థించండి.

**కోదాడ :**

సిస్టర్ వెంకటరమణ వివాహం, స్టేట్ స్టూడెంట్ కాన్ఫరెన్స్‌కు అటెండ్ అయిన విద్యార్థులు, మిషన్స్ రిట్రీట్ మరియు వాలడిక్టరీ బట్టి స్తుతించండి.

రానున్న ఎగ్జామ్స్, నూతన కమిటీ, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్, బ్రదర్ రాజు కొరకు, సిస్టర్ యశోద, సిస్టర్ హేమలత, బ్రదర్ జోనాతాన్ రాయ్ ఆరోగ్యం కొరకు, బ్రదర్ రవి యొక్క తల్లిగారి రక్షణ నిమిత్తం ప్రార్థించండి.

**మహబూబ్ నగర్ :**

నూతనంగా యాడ్ అయిన బ్రదర్ సందీప్ గ్రాడ్యుయేట్ కుటుంబం, జరిగిన వాలెడిక్టరీ ప్రోగ్రాం, డిగ్రీ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు వచ్చిన మంచి ఫలితాలను గురించి స్తుతించండి.

మార్చి 8–10 వరకు జరుగనున్న మిని డిటి కాంప్, ఇంటర్మీడియట్ పరీక్షలు, అవుట్ గోయింగ్ విద్యార్థుల కెరీర్ మరియు ఫ్యూచర్, నూతన కమిటీ, ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులకు కెరీర్ అడ్రెసింగ్ ప్రోగ్రాం కొరకు ప్రార్థించండి.

# *MAINTAINING UNITY IN THE FELLOWSHIP* ***(Eph 4:1-6)***

*Unity is the cry of the Church today.*

***By M.N.Ravikumar***



*Apostle Paul deals in the first 3 chapters of Ephesus about privileges, position and calling of a Christian. In 4, 5 and 6th chapters he urges to walk "worthy of his calling". Paul is writing this letter as a prisoner. Paul considered it as an honor to him. In spite of his sufferings he appeals them in tenderness to walk worthy of the Lord. The word "walk" appears 7 times in this letter, which means "Life style". "Life style" should be a dignified position in the body of Christ.*

***HOW TO PRESERVE UNITY IN THE FELLOWSHIP***

*If a believer wants to preserve unity in the fellowship, he must "Strive" for it. It cannot be gained with our own efforts. But it can be possible by the power of the Holy Spirit (4:2). We must be obedient to the Holy Spirit and we must have longing for unity. If we are not lead by the Holy Spirit we will become stumbling blocks in the fellowship. If we want to keep the unity in the fellowship, we must exercise the following virtues as Paul explained.*

***LOWLINESS (Humility)***

*If you want to preserve the unity in the fellowship, we must practice humility in our life. A genuine humility comes from the Lord. "A humble spirit is the hall mark of a person God uses". Leadership flourishes when we walk in humbleness. Peter says to his readers "Be ye clothed with humility" 1Pet 5:6. Always we must cloth humility in the fellowship in order to preserve unity in our E.U. and EGFs. God uses a person who has this quality. When we look into the life of our Lord, "The incarnation itself is a great miracle than all miracles he performed.*

- *He emptied himself of rule.....Humbled to rule.*
- *He refused to cling to the priorities of his own eternal deity.*
- *He laid aside his heavenly Majesty.*
- *He renounced his status and his privileges.*
- *He was humiliated, despised and crucified. (Phil 2:2-6)*
- *He stooped down to lowly*

*All these things are set before us for our imitation.*

***GENTLENESS***

*Gentleness means the attitude to submit to God's dealing without rebellion and arrogance. Meekness is not weakness. Meekness has power to overcome others. When Moses was severely criticized by Miriam, there was no retaliation from Moses. (Num 12:2) He gave room to God to act upon. God listened their accusations against his servant Moses. God's judgment came upon Miriam. To be gentle is the key of keeping dignity of a person and unity in the community.*

***LONG SUFFERING***

*Another Christian virtue that keeps harmony in the fellowship is practicing Longsuffering in the fellowship. Longsuffering means "Spirit of patience under prolonged provocation. It is ability to endure discomfort without fighting. Look at the life of Job, in spite of great*

*calamities occurred in his life, he did not lost patience. Peter reminds about the patience of Job" you have heard of the perseverance of Job" (1Pet 5:11). Long suffering is the fruit of the Holy Spirit (Gal 5:22). Longsuffering leads to – forbearance. "Conciliation pacifies great offences" (Ecc 10:4) UNITY OF THE SPIRIT IS THE RESULT OF WALK IN HOLY SPIRIT.*

***BEARING WITH ONE ANOTHER***

*If we really strive to keep unity in our fellowship we must bear with one another with love. We need to have positive love towards those who irritate, disturb or embrace us. Brotherly love is the love that esteems others better.*

- *Spirit always unite*
- *Devil always divide*

*Love and purity are the marks of True Discipleship. Without them Discipleship become cold says William Mc Donald The two hall marks of Apostles are..*

- *Ardent love for Jesus Christ*
- *Fervent love for one another*

*If we do not love and forgive one another it leads to..*

- *Spiritual blindness*
- *Hatred which eventually destroys us as in the case of Haman.*
- *We will become stumbling blocks in the fellowship.*
- *It retards our spiritual progress and makes us spiritual pygmies.*

*Lack of love is the main stumbling block on the road of revival. We should be peace makers but not Trouble Maker.*

*Unforgiving spirit always disturbs the unity of fellowship. We need to establish our love by forgiveness. Once our eyes have been opened to see the enormity of our offence against God, the injury which others have done to us appears by comparison extremely trifling (little value). We have an exaggerated view of the offences of others; it proves that we minimized our own.*

*If God answered the prayers of a believer who had unforgiving spirit, He would dishonor his own name.*

*Jesus can forgive anybody. Will you forgive anybody?*

*Forgiveness belongs to the matter of fellowship. If we truly experience God's forgiveness, then we will have a readiness in our heart to forgive others.*

***WHY SHOULD WE KEEP UNITY?***

*Unity is the nature of TRIUNE GOD. We see perfect unity in God HEAD. Triune God always acted in unity (in creation, in redemption, in salvation, in communion, in prayer, in glory and in regeneration). There is no difference between Jew and Gentiles in the Church. Paul emphasizes to keep the unity in the fellowship because (Eph 4:4,5)…*

- ***Believers are one in Christ** – Every believer belongs to one family, Christ abolished all barriers.*
- ***One Spirit dwells in us** - Same spirit dwell in all believers. If we dwell by one Spirit how can we have different spirits in the fellowship?*
- ***One Body** – In spite of differences (Race, caste, community etc.) we are called to be one body. All believers are important as each organ is important in the body.*
- ***One Lord** – Two believers follow one Lord, but not able to walk together in unity.*
- ***One faith**— We live on only one faith, on the death and resurrection of Christ, by whose death every believer is forgiven.*
- ***One Baptism** – Every believer is baptized in the name of Jesus Christ.*
- ***One God** – God is the father of all, we all belong to one family and children of the same family.*

***THE PRAYER OF JESUS FOR THE UNITY OF THE CHURCH***

*The following are the main points in the High Priestly prayer of Jesus our Lord. (Jn 17)*

- *Unity because we worship the same Father. vs 1-5*
- *Unity because all the saved belongs to the Son. vs 6-10*
- *Unity because all dwelt by the same Spirit. vs 11*
- *Unity because the Father and Son are united and we ought to be, too.vs11*
- *Unity because we live by the same Word. vs 14-17*
- *Unity because it will cause unbelievers to believe. vs 21,23*
- *Unity because we shall live together in heaven. vs 24*

***FACTORS CONSTANTLY DISTURB THE UNITY IN FELLOWSHIP***

- *Selfishness (Self centered life, self advantage)*
- *Self ego*
- *Self righteousness*
- *Seeking self glory*
- *Holier than thou art attitude*
- *Complexes – inferiority or superiority*
- *Self pity and self esteem*
- *Life of pride*
- *Unforgiving spirit*
- *Caste, community and regional feelings*

*It is very clearly evident, that Christian fellowships suffer harmony due to this sinful nature which is still reigning in our lives.*

***Fellowship is conditional upon our walking in the light (1Jn 1:**7). Sin breaks fellowship. Broken fellowship can be restored by repentance and confession.*

***"Love is the Basis of fellowship***
***Unity is the beauty of fellowship***
***Can we see this beauty in our fellowship?"***

## Telangana State Study Centre

| Module | Speakers | Dates | Director | Reg. Fee |
|---|---|---|---|---|
| How to deal Practical Talks | Bro. Bobby | 22nd 5pm to 24th 5pm May,2019 | Bro. Nanchariah | 500 |
| How to present the Gospel | Bro. Kodandaram | 24th 5pm to 26th 5pm May, 2019 | Bro. Mohan | 500 |
| How to take Devotions | Bro. Sudhir Kumar | 26th 5pm and 28th 5pm May, 2019 | Bro. Mani Babu | 500 |

Note : Registration fee for those who attend all modules is 1200/-

**అప్లికేషన్:** అప్లికేషన్ మరియు మరిన్ని వివరాలు మన వెబ్ సైటు http://uesits.in లో ఉన్నాయి. అప్లికేషన్ ఆన్ లైన్ లో నింపవచ్చు. అప్లికేషను మాకు చేరుటకు చివరి తేదీ 10-May-2019.

మరిన్ని వివరాలకు: Bro. Bobby 9885893688, Bro. Roy 9399995045, Bro. Manibabu 9533034381, Bro. Nancharaiah 8099905346, Bro. Mohan 9440115166

# దేవుని ప్రణాళికలో విద్యార్థి

– కథానిక



అద్విత్ తను ఇంటర్ మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతుండగా అనుకోకుండా ఒక ఇ.యు. క్యాంపుకు అటెండ్ అయ్యాడు. మారుమనసు పొందాడు. డి.టి కి వెళ్ళాడు.

అద్విత్ మంచి స్టూడెంట్ మంచి ఇ.యు. స్టూడెంట్ కూడా అగ్రికల్చర్ యూనివర్సిటీలో మొదటి సం|| చదువుతున్నాడు. ఎంతో కష్టపడి చదువుతాడు. పూర్తిగా దేవుని పైన ఆధారపడతాడు. ప్రతిరోజూ మీనింగ్‌ఫుల్‌గా Q.T చేసుకుంటాడు. నెమ్మదిగాను, నీటుగాను ఉంటాడు. ఇంతమంచిగా అద్విత్ ఉండటం హాస్టల్‌లోనూ, కాలేజీలోనూ అందరికీ మింగుడు పడదు. ఏ మాత్రం మంచితనం లేక పోయినా కాలేజ్‌కి కూడా సరిగా అటెండ్ అవ్వక అల్లరి మూకలను నాయకులుగా చలామణి అయ్యేవారినే లెక్చరర్స్ గుర్తిస్తారు. వారితో బాగా మాట్లాడతారు. అద్విత్ ఎంత మంచి మార్కులు తెచ్చుకున్నా సరే ఏ మాత్రం గుర్తింపు ఉండదు. అతడెవరో తెలియనట్లే ప్రవర్తిస్తారు. ప్రొఫెసర్లు కూడా తన ఎగ్జామ్ పేపర్ కరెక్షన్ విషయంలో కూడా ఎంతో నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తారు. తను అడగడానికి ప్రయత్నించినా ఏదో ఒక సాకు చెప్పి నిరాకరిస్తారు. చివరకు తనున్న రూం లో కూడా తనకేమీ తెలీదని, అనుకుంటారు రూమ్‌మేట్స్. తను రూంను ఎంతో నీటుగా ఉంచుతాడు. చాలా సిస్టమాటిక్‌గా ఉంటుంది తన దినచర్య. తనను చూసే వారికి తను చాలా చులకనగా ఉంటాడు. ఏ పొరపాటైనా చేస్తే పట్టుకొందాం అని చూసేవారు కొల్లలు. కాలేజీలోనైనా, హాస్టల్‌లో నైనా.

కాలేజ్ నుండి హాస్టల్ రూంకి వచ్చిన అద్విత్‌కు చాలా బాధగా ఉంది. తను ఎంతో కష్టపడి చేసిన ప్రాక్టికల్ ఎగ్జామ్ చాలా నిర్లక్ష్యంగా కరెక్షన్ చేసిన లెక్చరర్‌ను తలచుకుంటే చాలా కోపంగా ఉంది. తన ప్రక్కన ఉన్నవాళ్ళకు చాలా హెల్ప్ చేశాడు లెక్చరర్. తనకేమీ చేయకపోగా కరెక్షన్ విషయంలో దారుణంగా వ్యవహరించాడు. దీనికి గల ఒకే ఒక కారణం తను క్రిష్టియన్‌గా ఉండటం.

మంచిగా ఉంటూ నా పని నేను చేసుకొంటూ, ఒక మంచి స్టూడెంట్‌గా ఉంటే కూడా లోకమెందుకు హర్షించదు ? దేవున్ని మంచి శిష్యునిలా వెంబడించాలనుకోవడం తప్పా ? వెంబడించడములో దినదినమూ ఇన్ని కష్టాలా? ఇలా ఉంటే నేను మంచి శిష్యునిగా రాణించగలనా ? లేక వెంబడించడం మానేస్తే మంచి విద్యార్థిలా అందరి దృష్టి ఆకర్షించగలనా ? ఏది చెయ్యాలి ? ఇలా ఎన్నో విషయాలు బుర్రలో తిరుగుతున్నాయి. బుర్రవేడెక్కి చాలా అసహనంగా వెళ్ళి తన మంచం పైన పడుకున్నాడు. అలా పడుకొని మౌనంగా ప్రార్థించాడు. నా మనసుకు సమాధానమివ్వు దేవా ! అని మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు.

మెలకువ వచ్చి చూసేసరికి సమయం దాదాపు సాయంత్రం ఆరుకావచ్చింది. లేచి ఫ్రెషప్ అయ్యి బైబిల్ తీసుకున్నాడు. ఎందుకంటే ప్రాక్టికల్ ఎగ్జామ్ ఉండటం వల్ల తీరికగా Q.T చేసుకోలేదు. ఆ అసంతృప్తిని బేర్ చేయలేక మళ్ళీ చేసుకోవాలి అనిపించింది. రోమా 12, 13 అధ్యాయాలు చదువుతూ ఉంటే ఇంకా ఇంకా మళ్ళీ మళ్ళీ చదవాలనిపించింది. దేవుడే ఎదురుగా నిలబడి తనతో మాట్లాడుతున్నాడనే భావన కల్గింది. తన శరీరం పులకరించింది. దేవా! నీవెంత గొప్ప దేవుడివి నా అంతరంగం ఎరిగిన మహానీయుడివి! అంటూ స్తుతించాడు. తన లెక్చరర్స్ పట్ల, రూమేట్స్, క్లాస్‌మేట్స్ పట్ల తన వైఖరిని బట్టి క్షమాపణ అడిగాడు. యేసు క్రీస్తు నందు సద్భక్తితో బ్రతికే వారు హింస పొందుదురు, నా నిమిత్తం జనులు మిమ్మును నిందించినపుడెల్లా మీరు ధన్యులు, లోకం మిమ్మును ద్వేషించిన యెడల అని వాక్యాలు గుర్తుకు రాసాగాయి. అలా సమయం గడిచాక లేచి వెళ్ళి డిన్నర్ చేసి వచ్చాడు. మిగతా వాళ్ళ పట్ల ఇపుడు కోపం

కలగడం లేదు. అలవాటుగా తను రోజూ చదివే "స్ట్రీమ్స్ ఇన్ ద డెసర్ట్" అనే పుస్తకములో ఆ రోజుకు ఏర్పాటు చేయబడిన వాక్యభాగము చదివాడు. ఆ వాక్యాల వెంబడి తన కళ్ళు పరిగెడుతున్నట్లు చదువుతున్నాడు. మత్సర పడకు (కీర్తన 37:1)

ఊరికే తాపత్రయ పడిపోతూ ఆవేశపడకు. దుర్మార్గులు ప్రశస్త వస్త్రాలు కట్టుకుంటున్నారు. దుష్కార్యాలు చేసేవారు దినదినాభివృద్ధి చెందుతున్నారు. పరిపాలకులౌవుతున్నారు. తమతోటి వాళ్ళను అణగద్రొక్కుతున్నారు. విచ్చలవిడగా తిరుగుతూ గర్వంతో విర్రవీగిపోతున్నారు. సాధుజనులేమో ఇదంతా చూసి సహించలేక ఆందోళన పడుతున్నారు. తాపీగా ఉండు న్యాయం నీవైపు ఉన్నాకూడా ఆవేశానికి పోతే అనర్థాలే. మత్సర పడటం మెదడును వేడిక్కిస్తుంది గాని బండి కదలడానికి అవసరమయ్యే శక్తిని పుట్టించదు. మనం మత్సర పడినపుడు సాఫీగా సాగిపోతున్న జీవనయంత్రం రాపిడితో తిరుగుతుంది. నీ జీవన యంత్రాన్ని వేడెక్కనీయకు దేవుని కృప అనే చమురు నిన్ను సాఫీగా ఉంచుతుంది. వేడెక్కి ఆవేశం చూపించావంటే జనం నిన్ను కూడా దుష్టుడిగా జమ కడతారేమో ?

విశ్రాంతి లేని హృదయమా ఊరుకో
ఆవేశ పడకు ఆయాస పడకు
ప్రేమ చూపించడానికి దేవునికి
వేవేల మార్గాలున్నాయి
కేవలం నమ్మకముంచు
ఆయన చిత్తమేమిటో తెలుసుకో

హాహాకారాలు మాని నిబ్బరంగా ఉండు
వణికించే చలిగాలుల్లో కూడా
ఓ ప్రయోజనం దాచి ఉంచాడాయన
ధైర్యం సమకూడే దాకా
కేవలం ఆశతో కనిపెడుతూ ఉండు

ఆయన ఎదపై హాయిగా నిదురపో
ఆయన కృపే నీకు బలం
ఆయన శక్తి నిను కమ్ముకోగా
కేవలం విశ్రమించు చల్లగా

విడిపించుకోవాలని పెనుగులాడకు
నీ బ్రతుకులో దేవుని జీవం ఉంది
ఆయన్నుండి నీవు తొలగిపోకు
విశ్వాసం బలపడేదాక
కేవలం ప్రార్థించు, ప్రార్థిస్తూనే ఉండు

చదవడం అయిపోయాక పుస్తకాన్ని ప్రక్కనపెట్టి, అమ్మలాగా... కాదు అమ్మకంటే ఎక్కువగా ప్రేమించి లాలించి, నచ్చచెప్తూ బోధించినట్లు ఉంది అనుకున్నాడు. తన భారం బాధ తొలగి పోయి తన మనసు తేలిక అయినట్లు గ్రహించాడు. దేవా! నీవు గొప్ప దేవుడివి, గొప్ప దేవుడివి అనుకున్నాడు.

ఇదే కదా! ఆయన చిత్తం...

"మీరు లోకమర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనసు మారి నూతనమగుట వలన రూపాంతరం పొందుట" అనుకున్నాడు నిబ్బరంగా. "బలహీన సమయంలో నీ బలము ప్రసాదించుము" అని పాడుకున్నాడు మనస్పూర్తిగా

– సహోదరి. శ్యామల కృపారావు ఎ.జి. జోన్




Dear brother/sister,

Praise God for the wonderful Grace of our Lord Jesus Christ on our historical State Students Conference 2019. The conference is held from 8th Feb (6pm) to 10th Feb (2pm) at UESI TS study center, Jinnaram. Our faithful God enabled us to close the conference with surplus. And God met all the needs of the conference.

- Total delegates attended : 339
  Students : 302
  Graduates : 23
  Staff : 14
- All sessions are led excellently in the presence of the Holy Spirit God.

  Expositions : Bro.Sudhir Kumar
  Devotions : Bro.Rajanikanth
  Trends in friends : Bro.John Christopher
  Aspire to Inspire : Bro.Kodandaram
  Current scenario & Future UESI TS : Bro.John Sukumar

**Highlights of the conference :**

1. The delegates are Revamped with the vision for perishing students and they decided to bind with God's agenda
2. The current statistics, growth & downfall of UESI-TS are shared and made the delegates to think & plan the improvement strategies for their respective districts
3. current trends are discussed and empowered with the foundation of values of life, truth and justice.
4. are aspired to inspire by following the ASPECT formula ( Aim, Smart goals,Plan, Execute, Continue & Complete and Trusting God). And decided to give their best to be successful in every area of their lives.
5. are empowered to reform/revamp completely by presenting body,mind&ego to God.
6. every delegate is challenged to prepare themselves ready for God's work in God's kingdom
7. Each and every session of the conference was held to fulfil its objectives. The main objective of the conference is to renew the vision for perishing students and strengthening the students in faith through scriptures.

**Feedback from the delegates :**

**1.S.Meena, Nizamabad EU Student:**

I am so happy to be a part of this historical conference. I learned what to do in my life & how to fulfil God given responsibility with care. And learned how to Glorify God in studies.

**2.Jonathan Roy, Kodad EU Student :**

This conference revamped me really. I come to know how do I fell in temptations and how to be alert. Food, singing and all sessions are very nice. Thanks to God and State Students Conference. It's suggested to increase duration of the conference

**3.D.Nayomi, HCU EU Student :**

I was challenged to excel in my studies and to do ministry rigorously, to give up few things which are wasting my time. Pray for me to fulfil my promise with God

**4.Veerababu, Bhadrachalam EU Student :**

నేను SSC కి రావడం ద్వారా vision యొక్క ప్రాముఖ్యత ఏంటో తెలుసుకున్నాను. సెమినార్ ద్వారా మిషనరీగా ఆలోచించాలని నిర్ణయించుకున్నాను. సహవాసం, అందరితో పలకరింపు, గ్రాడ్యుయేట్స్ తో వ్యక్తిగత విషయాలు పంచుకోగలిగాను. SSC – 2019 కి సహకరించిన అందరికి నా ధన్యవాదములు.

**5.Bro Mahesh, Chennur Graduate:**


It's very Good conference for students. It's challenging for students in all areas.Those who are attended this may influence the society

Please Find below
Regards, **State Students Cell**, UESI TS




## UESI – TS State Missions Training Camp 2019

Theme : ... I have made you a watchman . . . Eze. 33:7 : Dates : 1 – 8 May 2019 Venue : Adilabad Dist., Speakers : Exposition : Mr. G Sudhir Kumar, State Secretary, Devotions : Mr. R Billy, Salem
Registrations: **Students : Rs. 500/-** **Graduates** : **Rs. 750/- Families : Rs. 1000/-**
Eligibility to attend the SMTC – LT Camp **Organizers:** Camp Director : Mr. K Gabriel, Staff, Hyd. 9985181803 Camp Coordinator : Mr. B Nagesh, Metpally – 9182873978
For More details: Yella Swamy Kathy, Dept., Secretary, 9440446234/ 7989872909




# ధీర నారి – దెబోరా




అది రామా మరియు బేతేలునకు మధ్యనున్న ఎఫ్రామీయుల మన్యప్రాంతం. అక్కడ ఉన్న సరళ వృక్షము క్రింద దెబోరా తీర్పు చేయుటకు కూర్చుని ఉండేది. ఇశ్రాయేలీయులందరు న్యాయము నిమిత్తము అక్కడకు వస్తుండేవారు.

♦♦♦

దెబోరా బారాకును పిలిచి పదివేల మంది మనుష్యులను సమకూర్చి తాబోరు కొండ వద్దకు రమ్మని ఆజ్ఞాపించింది. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నీ పక్షమున యుద్ధము చేసి సీసేరా రథములను నీకు అప్పగిస్తాడనే సందేశాన్ని బారాకుకు జ్ఞాపకంచేసింది.

♦♦♦

పదివేల మంది మనుష్యులను సమకూర్చగల సత్తావున్న బారాకు యుద్ధమునకు మాత్రం దెబోరా వెంట వస్తేనే వెళతానని దెబోరాతో పలికినపుడు ఆమె అతనివెంట వెళ్ళింది.

♦♦♦

న్యాయాధిపతులు 4,5 అధ్యాయాలలో వివరించబడిన పై సన్నివేశాలు దెబోరా యొక్క ధైర్య సాహసాలకు ప్రతీకలు. గృహిణిగా, న్యాయాధిపతిగా, ప్రవక్త్రిగా, యోధురాలిగా దెబోరా జీవితం బైబిల్ గ్రంథంలో లిఖించబడింది. సంఘంలో స్త్రీ పాత్ర ఏమిటి? పాతనిబంధనలో ఆమె విధులకు పరిమితులేంటి? మొదలగు ప్రశ్నలతో ఈనాటికి కూడా క్రైస్తవ సమాజం స్త్రీలను వారికి దేవుడిచ్చిన తలాంతులను పూర్తిగా వినియోగించడానికి ఆటంకపరుస్తున్న వ్యక్తులకు దేవుడు చూపించిన చక్కటి ఉదాహరణ దెబోరా జీవితం.

**దెబోరా నివసించిన కాలం :** యెహోషువా మరణించిన తరువాత ఇశ్రాయేలీయులను న్యాయాధిపతులు పరిపాలించారు. ఒత్నియేలు, ఏహూదు, షమ్గరుల తరువాత దెబోరా నాలుగవ న్యాయాధిపతిగా ఇశ్రాయేలీయులను ఏలింది. ఏహూదు మరణించిన తరువాత యూదులు ధర్మశాస్త్రమును విడిచి విగ్రహారాధికులయ్యారు. దాని ఫలితముగా దేవుడు వారిని కనానీయుల చేతికి అప్పగించాడు. కనానీయుల రాజు వద్ద సీసెరా అనే ఒక క్రూరమైన సేనాధిపతి యూదులను 20 సంవత్సరాలుగా హింసలకు గురిచేశాడు. సీసెరా వద్ద తొమ్మిది వందల ఇనుపరథాలు ఉండేవి. అంతేకాకుండా గొప్ప సైన్యాన్ని కలిగివున్న సీసెరా యొక్క ఆధిపత్యము నుండి విడిపించమని ఇశ్రాయేలీయులు దేవునికి మొర్ర పెట్టారు. ఆ దినాలలో దేవుడు దెబోరా ప్రవక్త్రిని లేవనెత్తాడు.

దెబోరా ఎఫ్రాయిములో రామా మరియు బేతేలు మధ్య వున్న ప్రాంతంలో నివసించేది. అక్కడ పాపము మరియు విగ్రహారాధన అధికంగా ఉన్నప్పటికీ ఆమె దేవునియందు , ఆయన ధర్మశాస్త్రము నందు నమ్మికయుంచింది. ఆమె జ్ఞానము గల స్త్రీ మరియు దేవుని భయము కలిగి జీవించేది. ప్రజలు ఆలోచన నిమిత్తము ఆమె వద్దకు వచ్చేవారు. ఆమె ఒక సరళ వృక్షము క్రింద కూర్చుండి బహిరంగంగా ప్రజలకు తీర్పు ఇచ్చేది. ఆమె యూదులను వారి చెడు మార్గములను విడిచి దేవుని వైపు తిరుగమని హెచ్చరించేది. యూదా దేశస్థులంతా ఆమెను ఎంతో గౌరవించేవారు.

**దెబోరా విలక్షణ నాయకత్వం :** యెహోషువ, సమూయేలుల మధ్యకాలంలో ఇశ్రాయేలును పరిపాలించిన పన్నెండు మంది న్యాయాధిపతులలో దెబోరా ఒక్కతే స్త్రీ. దెబోరా ఇశ్రాయేలీయుల జాతీయ నాయకురాలు మరియు ఆత్మీయ నాయకురాలుగా కూడా వ్యవహరించింది. ఇశ్రాయేలీయులకు దేవుని సహాయం అవసరమైన క్లిష్ట సమయంలో ఆమె దైవ ప్రతినిధిగా వ్యవహరించింది. దెబోరా పురుషులను ఓడించి ఆ స్థాయికి రాలేదు గాని దేవుడే ఆమెకు ఆ

బాధ్యతలు అప్పగించాడు. ఆమె ప్రజలను దేవుని యొద్దకు నడిపించుటకు మరియు శత్రువుల బారి నుండి వారిని విడిపించుటకు నియమించబడింది. దేశమంతా ఆమెను నాయకురాలిగా గుర్తించింది. దెబోరా ఆధ్యాత్మిక, భౌతిక సమస్యలకు తీర్పు తీర్చి, దైవ సంబంధమైన విషయాల్లో ప్రజలకు సూచనలిచ్చేది.

దెబోరా ప్రవక్త్రి దేవునికి, మానవునికి మధ్యవర్తి. దైవ వాక్కును ప్రకటించిన స్త్రీ. ఉన్నత స్థాయిలో ఉంటూ ఈమె ప్రేమతో, ప్రజలలో దైవ సంబంధమైన అవగాహన కలిగించింది. ఇశ్రాయేలు దాస్యపు కాడిని తొలిగించడానికి అది అనుకూల సమయమని తెలుసుకుంది. యుద్ధము చేయుటకు తాను నియమించబడలేదని నిశ్చయంగా తెలుసుకుంది. అందుకే కాదేషు నివాసి, అబీనోయము కుమారుడు బారాకుకు " పది వేలమందిని సమకూర్చమని" ఆజ్ఞాపించింది (న్యాయా 4:6). అంతేకాకుండా "వారి సంఖ్యను చూసి భయపడొద్దు" (న్యాయా:4:6,7)అంటూ తన ఆజ్ఞలో ఒక ప్రోత్సాహకరమైన పిలుపును ఇచ్చింది. దెబోరా ఆధ్యాత్మిక నాయకత్వం బారాకులో ధైర్యాన్ని నింపింది. ఆమె అతనితో వుంటే చాలు, దేవుడే తన శత్రు సైన్యాలతో పోరాడుతాడనే ధృఢమైన నమ్మకం బారాకుకు కలిగింది. అతడు ఒక బలమైన నాయకుడుగా నిలబడి, విశ్వాస వీరునిగా (హెబ్రీ 11:32 లో) లెక్కించబడ్డాడు. దేవుని కోసం వీరుడయ్యేందుకు బారాకుకు దెబోరా సహాయపడింది. వారిరువురిలో ఎవరు గొప్ప అన్నది ప్రశ్న కాదు గాని దైవ ప్రణాళికలో వారు సాధనాలుగా సమానంగా వాడబడ్డారు. దేశ క్షేమం కోసం ఒకరికొకరు సహకరించుకున్నారు.

సైన్యాన్ని సమకూర్చిన తరువాత, వారిరువురు తారు పర్వతమెక్కి క్రిందభాగాన వున్న యెజ్రాయేలు మైదానంలో శత్రు సైన్యాన్ని చూశారు. దేవుడు దెబోరా ద్వారా తన చిత్తాన్ని తెలియజేసాడు (న్యాయా 4:14) అది బారాకును పురికొల్పింది. యుద్ధ సమయానికి ఆ ప్రదేశంలో వాతావరణం మారిపోయింది. శత్రు సైన్యంపై వడగళ్ళ వర్షం కీషోను నది నుండి పొంగి పొర్లింది. విజయానికి బదులు ఓటమిని చవిచూసింది శత్రుసైన్యం. ఈ యుద్ధమంతటిలో దేవుని హస్తాన్ని చూడగలిగాడు బారాకు. శత్రు సైన్యాన్ని వెంటాడి సైనికులందరినీ వధించాడు. సీసెరా తన రథం దిగి పారిపోవాలని తలంచాడు. కాని యాయేలు అను స్త్రీ చేతిలో చిక్కి తన ప్రాణాలు పోగొట్టుకున్నాడు (న్యాయా 4:18:21).


**దెబోరా ఆలపించిన స్తుతి గీతం :** దెబోరా ప్రవక్త్రి మాత్రమే కాదు, కవయిత్రి కూడా. ఇశ్రాయేలీయుల విడుదల సందర్భముగా మిరియాము, దావీదు పాడిన కీర్తనల పోలికలో ఈ కీర్తన కూడా ఉన్నట్లు చూడగలము. శత్రువులను ఎదురించుటలో నెమ్మదిగా వున్న వారిని గద్దిస్తూ, యుద్ధము ఎంత భయంకరంగా జరిగిందో వివరిస్తూ, దేవుడు వారి పట్ల చేసిన అద్భుతాలను కొనియాడుతూ ఒక విజయగీతాన్ని బారాకుతో కలిసి ఆలాపించింది దెబోరా. మిగతా నాయకులు వారిని వెంబడించారు.

గత కాలంలో దేవుడు ఇశ్రాయేలును సంరక్షించిన విధానాన్ని న్యాయా (5:3-5) వచనాలలో దెబోరా జ్ఞాపకం చేస్తున్నది. ఇశ్రాయేలును ఎన్నుకొని వారి మధ్య నివసించే యెహోవా ఇశ్రాయేలీయుల స్వంత దేవుడు. ఆయన వారికి సహాయము చేయుటలో ప్రకృతి కూడా సహకరించింది. కనానీయుల క్రింద నలిగినపుడు వారి జీవితాలు ఎలా ఉండేవో 6-8 వచనాలలో గుర్తు చేసింది. 9వ వచనములో తనను వెంబడించిన నాయకులను గూర్చి, 10-12 వచనాలలో వారికి లభించిన విజయాన్ని గూర్చి వివరించింది. 13-18 వచనాలలో తమతో కలవకుండా వున్న మిగతా తెగల వారిని గూర్చి ప్రస్తావించింది. 19-23 వచనాలలో యుద్ధాన్ని వివరిస్తూ నక్షత్రాలు దేవుని ప్రజల కోసం పోరాడాయి అంటూ తనదైన కావ్యభాషలో వివరించింది దెబోరా. 24-27 వచనాలలో సీసెరాను హతం చేసిన యాయేలు ధైర్యసాహసాలను అభినందించింది. కనానీయురాలైన హెబెరు భార్య యాయేలు. ఆమె ఇశ్రాయేలీయురాలు కానప్పటికీ శత్రు సైన్యాధిపతిని

అంతమొందించడానికి దేవునికి ఆమె ఉపయోగపడింది. 31 వచనములో దేవుని కీర్తిస్తూ ఆయన ఇచ్చే విజయము యొక్క అనంతమైన ప్రభావాన్ని శ్లాఘించింది దెబోరా.

మనము కూడా మన జీవితాలలో శత్రువుని ఓడించి రక్షణ లోనికి నడిపించిన క్రీస్తు ప్రభువును అనుదినం కీర్తనలతో కొనియాడాలి. పాపమనే దాస్యపు కాడి క్రింద నుండి దేవుడు మనలను ఏవిధంగా విడుదల చేశాడో జ్ఞాపకం చేసుకోవాలి. మనతో పాటు మన సహవాసం లోని వారితో కలిసి దేవుని స్తుతించాలి. దెబోరా పరిపాలించిన దినాలలో 40 సంవత్సరాలు ఇశ్రాయేలు దేశం నిమ్మళముగా వుంది. ఆయనను ప్రేమించేవారు బలముతో ఉదయించు సూర్యుని వలె ఉంటారు అని పలికిన దెబోరా యొక్క నిరీక్షణను మనమూ కలిగివుండాలి. దేవుని సమాధానము ఆయన ప్రజలపై ఎల్లప్పుడూ ఉండును గాక!

– సిస్టర్ రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా




## GIVING: ODOUR OF SWEET SMELL

**Text** **Phil 4:10-20**




**Context** :

Paul and his companions began the church at Philippi, on his second missionary journey (Acts 16:11-40). This was the first church established on the European continent. The Philippian church had sent a gift with Epaphroditus (one of their church members) to Paul (4:18), who then was in a Roman Prison.This letter was written to thank them for their gift to Paul and to encourage them in their faith

**Author** : the Apostle Paul

**Date written** : AD 61

**Introduction :**

Did you see any church, giving sacrificially and continually but not growing spiritually? You say no, exactly right and also it always been joyful in the Lord. Here in the passage we see the same thing in giving the Philippian church to Paul always in all needs. And the church is ever overjoyed and ever remembered before the Lord. It helped Paul the more and it had been used in the ministry.

In the Second World War Winston Churchill challenged the country with the words, “Give us the tools we will finish the Job”. They gave the things and the army finished the job. Now God always encourages us to give our money for the Gospel, Missions and for the Needy. And then God will finish all the things in our lives and in saving the people for the upcoming kingdom of heaven.

C T Studd gave his whole money, Jim Eliot gave his life, and our Pioneers gave there all to the UESI, and those are the odour of sweet smell before the Lord forever and ever. Here we have some questions to dig the truths from the passage

**Questions:**

1. Who sent money to Paul? (18)
2. What is compared as the fragrant offering to the God in the text? (18)
3. List out the commitments and adjustments of Paul (11-13)
4. For what reasons Philippians sent the needs to Paul?
5. Imagine, why the Philippians are faster than all other churches to give Paul? (15, 16)
6. Why most of our generation is not like Philippians in ‘giving’?
7. Personally examine which things hold you back to not to give generously?

**- Bro. Srinivas, Staff- Nalgonda.**



# HEALTH CARE - ORTHO PROBLEMS

**1Q)** Can we classify the problems (diseases) pertaining to ortho (human bones) what are they? What are the general ortho problems? Is this because of age factor ?

**Ans:**Classification of musculoskeletal disorders (orthopedic disorders)

A) Arthritis -Osteo arthritis (OA)
- Rumatoid arthritis (RA) - Infectious arthritis

B) Tendinitis, bursitis

C) Fibromyalgia

D) Osteoporosis

E) Sports injuries

F) Congenital disorders
- Genu valgum (knock knees)
- Genu varum (bow legs)
- Genu recurvatum (hyper extension of knee)

The general & common orthopedic problems facing in our daily life are mechanical spinal pains & osteo arthritis, the common causes for mechanical spinal pains are due to static work, improper maintaince of posture in work station & also the deficiency of vitamin D3 & B12 The common causes for osteo arthris are Age, overweight, hard core works (labors who lifts weights etc.) & also calcium deficiency, the most of the muscular skeletal disorders are caused due to stress& age factor).

**2Q)** How can we measure bone deficiency or identify ortho problem in the initial stages?

**Ans):** We can measure the ortho problems by conducting physical examination done by physiotherapist ,even in x-ray and also BMD test(Bone mineral density) where we can identify Bone density in early stages.

**3Q):**What are the reasons for joint pains? Can we take these problems leads to heart disease?

**Ans)** The reasons for joint pain can be due to age process, vitamin D3, B12 & calcium deficiency, overweight, sedentary life, long standing works, static work (desktop work, sewing machine work etc.) & also modern life style (like late night sleeping, using electronic gadgets long time, alcohol & smoking).

Not all joint pains can be related to heart disease but Rumatoid Arthritis(RA) joint pain can cause heart related problems because RA is autoimmune disorders of blood, which can increase the risk of heart disease, not only heart but also increase the risk of lungs & eyes.

**4Q)** At present we are observing knee problems. What are the actual causes for this & what is the remedy?

**Ans):** In modern life we observe lot of people facing knee problems, this is due their work & profession, because in modern life, machines are playing a main role in all works, where people becoming sedentary & also static. Which leads to rigidness of joints & muscles, causes musculoskeletal pain( muscle & joint pains)the only remedy to overcome this problem , weekly 3 days morning exercises, morning walk, stretching's, doing regular breathing exercises & taking good diet.

**5Q)** How physiotherapy helps for ortho problems?

**Ans):** Physiotherapy plays a main role in orthopedic problem. It has a different types of techniques and therapy to treat the patients. Such as exercise therapy, mobilization & manipulation, & also electro therapy.

**6Q):** What are the food habits & exercises to follow?

**Ans):** Taking a good diet such as proteins & calcium related food, leafy vegetables, & avoid eating non veg. Doing a good exercises, morning walk or jogging, breathing exercise, routine stretching's, & playing different types of sports (badminton, basketball etc.), doing swimming atleast 45mins in a day at least for 3 days a week.

**Dr. Krishna Mohan Chilukoori, B.P.T.**
Consultant Physiotheropist NIRD &PR Health center
(Under ministry of rural development, Govt. of India.)

# మహారాష్ట్ర స్టేట్ సెక్రటరీ గారితో ముఖాముఖి



ఎడిటర్ : మీ వ్యక్తిగత విషయాలను మా పాఠకులకు తెలియజేస్తారా ?

సురేష్ : నా పేరు సురేష్ డబ్ల్యు జాదవ్. నాది హైందవ నేపధ్యం. మా స్వగ్రామం చాంద్‌గాంవ్. ఇది ఔరంగాబాద్ జిల్లాలో వైజాపూర్ తాలూకాలోని ఒక మారుమూల కుగ్రామం. నేను యం.ఎ. ఇంగ్లీషు రెండవ సంవత్సరంలో ఉండగా పూర్తికాల పరిచర్యకు దేవుడు నన్ను పిలిచాడు. తరువాత నేను బ్యాచిలర్ ఆఫ్ థియాలజీ చేసాను.

ఎడిటర్ : మీ బాల్యం మరియు విద్యార్థి దశ గురించి వివరిస్తారా ?

సురేష్ : నేను ఒక పేద హైందవ కుటుంబంలో జన్మించాను. నేను ఏడవ తరగతిలో ఉండగా నా తండ్రిని కోల్పోయాను. నా సొంత గ్రామములోనే నేను ప్రాథమిక విద్యను పూర్తి చేసాను. 10వ తరగతి వరకు వైజాపూర్ నందు విద్యను అభ్యసించాను. నేను నా తల్లిదండ్రులకు 10వ సంతానం. నా బాల్యంలో నేను చాలా సమస్యాత్మకంగా ఉండి నా తండ్రి కోపానికి తరచూ గురయ్యేవాడిని.

ఎడిటర్ : యౌవనస్తుడుగా మీ జీవితం, మీ స్నేహాలు, మీ అలవాట్లు, శోధనలు ఎలాగుండేవి ?

సురేష్ : నా యవ్వన జీవితం చాలా జుగుప్సాకరంగా ఉండేది. చెడు స్నేహం, కళాశాలలో ప్రతిరోజూ ఎన్నో శోధనలు, సమస్యలు ఎదుర్కొనే వాడిని. నేను జీవించే జీవితం ఎంతో ప్రమాదకరంగా ఉండేది. కానీ వాయిద్యాలు వాయించాలన్నా, పాటలు పాడాలన్నా నాకు చాలా ఇష్టం. ఈ అలవాటు నేను కృంగిపోకుండా శోధనకు గురికాకుండా కాపాడేది.

ఎడిటర్ : మీకు ఎవరు సువార్తను అందించారు ?

సురేష్ : డాక్టర్ యస్.పి. ధివర్ అనే 62 సంవత్సరముల వయస్సు కల వృద్ధురాలు ఉండేది. ఆమె వద్దకు నేను అంగ్ల భాష నేర్చుకోవడానికి వెళ్ళేవాడిని. ఆమె నాకు ఆంగ్ల భాష నేర్పుతూ క్రీస్తును నాకు పరిచయం చేశారు. దేవుని వాక్యం ప్రతిరోజూ నాకు వినిపించేవారు.

ఎడిటర్ : మీ మారు మనస్సు అనుభవం గూర్చి తెల్పుతారా ?

సురేష్ : ప్రతిరోజు ధివర్ ఆంటీ వద్దకు వచ్చేవాడిని. నాకోసం ప్రతిరోజూ ఆమె ప్రార్థించి దేవుని వాక్యం ఉపదేశించేవారు. నేను ప్రతిదినం దేవుని వాక్యం వింటూ, దేవుని వాక్యాన్ని ఎక్కువగా ఇష్టపడేవాడిని. నా స్థితిని నేను గ్రహించి పాపమును ఒప్పుకోవడానికి వాక్యం నా హృదయంలో పని చేసింది. నేను ప్రభువును అంగీకరించి నా జీవితాన్ని ప్రభువుకు సమర్పించుకున్నాను.

ఎడిటర్ : పూర్తికాల సేవకు మీ జీవితాన్ని సమర్పించుకోవడంలో మీపై ప్రభావం చూపిన విషయం ఏమిటి ?

సురేష్ : ప్రభువును నమ్మిన తరువాత 1997 ఆద్యాత్మిక విద్యనభ్యసించడానికి బైబిల్ కళాశాలలో చేరుటకు తీర్మానించుకున్నాను. డాక్టర్ ధీవర్ నన్ను పూర్తికాల పరిచర్య కోసం దేవుని వాక్యం ద్వారా ప్రోత్సహించారు. క్రమంగా దేవుని సేవించుటకు నేను పూర్తికాల పరిచర్యకు నన్ను నేను సమర్పించుకున్నాను. మా గ్రామస్థులకు, మా బంధువులకు క్రీస్తును ప్రకటించాలని నా ప్రగాఢ వాంఛ.

ఎడిటర్ : మీ వివాహ విషయంలో దేవుని చిత్తానికి లోబడి ఏ విధంగా మీ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకున్నారు ?

సురేష్ : నా సతీమణి పేరు సంగీత. కుమారుడు షాలేమ్, కుమార్తె సోఫియా. వాస్తవముగా నేను నా బంధువుల అమ్మాయిని నా భార్యగా స్వీకరించవలసిన పరిస్థితి వచ్చింది. దేవుని వాక్యం

ద్వారా, తోటి విశ్వాసుల ఆత్మీయ సహవాసంలో దేవుని చిత్తానికి లోబడి దేవుని అంగీకరించి పరిచర్య పట్ల భారం కలిగిన, దర్శనం కలిగిన వ్యక్తిని వివాహం చేసుకున్నాను. ప్రస్తుతం మేము కుటుంబంగా దేవుని సేవిస్తున్నాము.

ఎడిటర్ : యుఇయస్ఐ పరిచర్యలో మీరు ఎప్పుడు జాయిన్ అయ్యారు ?

సురేష్ : జూన్ 2006లో స్టాఫ్ వర్కర్‌గా యుఇయస్ఐ పరిచర్యలో జాయిన్ అయ్యాను.

ఎడిటర్ : మహారాష్ట్ర స్టేట్ సెక్రటరీగా మీ దర్శనం ఏమిటి ?

సురేష్ : మహారాష్ట్రలోని అన్నీ జిల్లాలలో విద్యార్థి పరిచర్య ప్రారంభించబడి కొనసాగాలి. విద్యార్థి పరిచర్య వాసిలోనూ రాసిలోనూ ఉత్తమంగా ఉండాలి. స్థానిక సంఘాలలో విద్యార్థి పరిచర్య గూర్చి అవగాహన లేదు. వాక్యానుసారమైన బోధ, జీవితం కొరతగా ఉంది. పరిచర్యపై అవగాహన వాక్యానుసారమైన బోధ, జీవితం కోసం ప్రార్థించి పనిచేయడమే నా దర్శనం.

ఎడిటర్ : మీరు మరిచిపోలేని అనుభవం గూర్చి తెల్పుతారా ?

సురేష్ : నేను బలహీనపడినపుడు, అనారోగ్య పరిస్థితులలో ఏ దారి తెలియనప్పుడు, ఆయన అదృశ్య హస్తం నాకు తోడుగా ఉండడమే నా మరిచిపోలేని అనుభవం. ఇది అనుదిన అనుభవం. రోడ్డు ప్రమాదంలో నా భుజం ప్రక్కటెముకలు విరిగిపోయి కదలలేని స్థితిలో ఉన్న నన్ను ఆయన స్వస్థపరచడం నేను ఎన్నడు మరిచిపోలేను. ఎల్లప్పుడూ ఆయనను కృతజ్ఞతతో స్తుతిస్తాను.

ఎడిటర్ : మా పాఠకులకు అమూల్యమైన మీ సాక్ష్యాన్ని తెలియజేసిన మీకు "విద్యార్థి వెలుగు" కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

## మీ ప్రతిస్పందన


1. 'విద్యార్థి వెలుగు' క్రమంగా మీకు అందుతుందా ?
   ☐ లేదు ☐ అప్పుడప్పుడు ☐ అందుతుంది
2. 'విద్యార్థి వెలుగు'ను మీరు చదువుతున్నారా ?
   ☐ లేదు ☐ అప్పుడప్పుడు ☐ చదువుతున్నాను
3. మొదటిగా మీరు ఏ పేజీ చూస్తారు ?
   ☐ ఫజిల్ ☐ మెయిన్ ఆర్టికల్ ☐ కోశాధికారి లేఖ ☐ ఇతర అంశాలు
4. 'విద్యార్థి వెలుగు' ను పూర్తిగా మొదటినుండి చివర వరకు చదువుతారా ?
   ☐ లేదు ☐ ఎప్పుడైనా ☐ పూర్తిగా చదువుతాను
5. 'ప్రార్థనాంశాలను' మీ వ్యక్తిగత ప్రార్థనలో గుర్తు చేసుకుంటారా ?
   ☐ లేదు ☐ అప్పుడప్పుడు ☐ ప్రార్థిస్తాను
6. తెలుగు, ఇంగ్లీషు వ్యాసాలలో (articles) వేటిని యిష్టపడతారు ?
   ☐ తెలుగు ☐ ఇంగ్లీషు ☐ రెండూ
7. 'విద్యార్థి వెలుగు' మ్యాగజైన్ డిజైన్ ఎలా వుంది ?
   ☐ పర్వాలేదు ☐ బాగుంది ☐ నాణ్యత పెరగాలి
8. ఏ తేదీకి 'విద్యార్థి వెలుగు' మీకందితే సంతోషిస్తారు ?
   ☐ మొదటి వారం ☐ రెండవ వారం ☐ 3వ తేదీ లోపల
9. నీ ఆత్మీయ ఎదుగుదలకు 'విద్యార్థి వెలుగు' ఉపయోగపడుతుందా ?
   ☐ లేదు ☐ ఉపయోగపడుతుంది ☐ ఆశించినంతగా లేదు
10. 'విద్యార్థి వెలుగు' అభివృద్ధికి మీ సలహా....

   ..............................................................................

(మీ ప్రతిస్పందనను ✓ తో గుర్తించి ఈ పేజీని వాట్స్‌యాప్ ద్వారా 9492813597 కు పంపండి)

PUZZLE

## మార్చి '19 పజిల్




అడ్డం :

2. తుఫాను సమయంలో ఓడను తేలిక చేసినదెవరు ?
4. యోనా పలుకకూడని మాట రెండుసార్లు దేనిగురించి పలికాడు ?
5. యోనా గ్రంథంలో ఒక్కసారే వ్రాయబడిన శక్తివంతమైన క్రియారూపక పదం ఏమిటి ?
9. రెండవ అధ్యాయంలోని యోనా ప్రార్ధనలోని మాటలు ఏ గ్రంథంలోని వచనాలు ?
11. యోనా శ్రమ పోగొట్టుటకు యెహోవా చేసిన ఏర్పాటు ఏమిటి ?
12. యోనా మూడు దినములు ఏ జలచరం కడుపులో ఉండెను ?

నిలువు :

1. పాతాళగర్భం అనగా హెబ్రీ భాషలో అర్థం ఏమిటి ?
3. యోనా అనగా అర్థమేమి ?
6. ఓడను తేలిక చేయుటకై సముద్రములో ఏమి పారవేశారు ?
7. ఎన్ని దినములకు నీనెవె పట్టణం నాశనం కాబోతుందని యోనా చెప్పాడు ?
8. యోనా ప్రార్ధనలోని ఫిర్యాదులు ఎన్ని ?
10. నీనెవె పట్టణస్థుల పాపం గురించి సవిస్తరంగా వ్రాయబడిన గ్రంథం ఏది ?

– సహోదరి త్రివేణి శ్రీనివాస్,
రామంతాపూర్.

## ఫిబ్రవరి '19 పజిల్ జవాబులు

**నిలువు**

1. ఆకోరులోయ
2. షోమ్రోను
3. ఎఫ్రాయిము
4. తామరపుష్పము
5. యెజ్రెయేలు
6. బలిపీఠము
7. ఒలీవచెట్టులా

**అడ్డం**

8. యాకోబు
9. గోమేరు
10. లోరూహామా
11. దిబ్లయీము
12. ఇశ్రాయేలు
13. వర్షములా
14. షల్మాను
15. చిగురుపెట్టుసరళవృక్షము

<u>**విజేతలు**</u>

1. టి. బెంజమిన్ ఫ్రాంక్లిన్, నాచారం
2. యం. సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి
3. డి. సుధాకర్, సిద్దిపేట
4. బి. ప్రేమ సదానందం, మంచిర్యాల
5. పి.రాణి జగదీష్, మిర్యాలగూడ
6. మోనికాసెలెస్, మంచిర్యాల
7. యన్. మోహన్, స్టాఫ్, కరీంనగర్
8. పార్వతి సాంబిరెడ్డి, సంగారెడ్డి

# కోశాధికారి కలం నుండి.....

### "మా దేవుని మందిరమును మేము విడిచిపెట్టము" - నెహెమ్యా 10:39

ప్రియమైన యు.ఇ.యస్.ఐ. - తెలంగాణ సభ్యులందరికి ప్రభువైన క్రీస్తునామములో శుభములు. ఆర్థిక సంవత్సరం ముగింపు మాసములోఉన్న మనందరికీ ముఖ్యముగా రెండు అంశములను, తప్పకుండా గమనించాలని మనవి :

1. అన్ని ఇయు/ఇజిఎఫ్ local accountsను తప్పకుండా ఆడిట్ చేయాలి. ఇజిఎఫ్ అకౌంట్‌ను ప్రెసిడెంట్, మరియు ట్రెజరర్ కలిసి, ఇయు account ను ప్రెసిడెంట్ , ట్రెజరర్, మరియు సీనియర్ అడ్వైజర్ కలిసి సంవత్సరము మొత్తానికి ఎంత రాబడి వచ్చినది మరియు ఎంత ఖర్చు అయినది చూడాలి. ఇది రాబోయే సంవత్సరము యొక్క బడ్జెట్ అంచనాకు ఎంతో ఉపయోగ పడుతుంది.

2. మన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మార్చి 2019 లో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయము తీసుకొన్నారు. "అన్ని ఇయు, ఇజిఎఫ్ లు నేషనల్ యుఇయస్ఐ కి పంపించే మొత్తమును స్టేట్ అకౌంట్‌కు పంపిస్తే, ఆ వచ్చిన మొత్తమును ఒక్కసారే స్టేట్ నుంచి నేషన్ కి పంపించవచ్చు". మీరు ఎంత స్టేట్‌కు మరియు ఎంత నేషన్ కి అనేది అకౌంటెంట్‌కు తెలియజేయగలరు.

నెహెమ్యా 9, 10 అధ్యాయాలు పరిశీలిస్తే, ప్రజలు దేవుని సన్నిధిలో వారి పాపములు ఒప్పుకుని సరి చేసుకున్న తరువాత, దేవునికి ఇచ్చే విషయములో మంచి నిర్ణయము తీసుకున్నారు. వారి మొదటి ఫలములను, దశమ భాగములను, మరియు ప్రతిదినము మందిరమునకు కావలిసినవన్నిటిని సమకూర్చుటకు నెహెమ్యా 10:39లో చెప్పినట్లుగా దేవునితో తీర్మానము చేసుకున్నారు. వారితో పాటు మనము కూడా ఆయన పని విషయములో ఎంతో జాగ్రత్త తీసుకుందాము.

స్తుతించండి: 1. గడిచిన ఆర్థిక సంవత్సరము అంతటిలో దేవుని కృపను బట్టి

2. స్టాఫ్ కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి

ప్రార్థించండి: 1 . ప్రతి నెల బడ్జెట్ రూ. 7 లక్షల కొరకు 2 . స్టడీ సెంటర్ 2nd phase మొదటి స్లాబ్ నిమిత్తం, డైనింగ్ హాల్ మరియు మీటింగ్ హాల్ పనులకు అవసరమైన మొత్తము రూ. 60 లక్షల కోసం.

ప్రశ్న 5 : సంవత్సరంలో ఒక్కసారైనా Local Treasury ని Zero చేసి Amount అంతటిని State/Nation కి పంపించడానికి ఏనెల బాగుంటుంది?
జవాబు : మార్చి నెలతో మన కార్యక్రమాలన్ని పూర్తి అవుతాయి. కనుక మార్చి, ఏప్రిల్, మే నెలలలో ఏదో ఒక నెలలో పంపించవచ్చు.

ఇట్లు,
క్రీస్తులోమీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - 7 Lacs | | | |
|---|---|---|---|
| February'19 | | | |
| **Receipts** | **Rs.** | **Payments** | **Rs.** |
| Opening Balance | 154 | Committee Meetings | 1,630 |
| General Fund | 4,99,566 | Camps & Conferences | 30,000 |
| Staff Support | 58,000 | Field Staff Salary | 4,07,652 |
| SWF | 4,300 | Repairs & Maintenance | 15,780 |
| | | Office Rent | 12,800 |
| | | Office Staff Salary | 50,017 |
| | | TS - EGF | 3,000 |
| | | Bihar | 16,000 |
| | | UESI | 25,000 |
| | | Closing Balance | 141 |
| Total | 5,62,020 | Total | 5,62,020 |

# స్నేహితునికి ఓ సైనికుడి లేఖ

మనిద్దరమూ 18 వ ఏటే ఇంట్లోంచి బయటకు వచ్చాం...
నువ్వు నీ JEE క్లియర్ చేశావ్...నేను NDA కు సెలక్ట్ అయ్యాను...
నువ్వు ఐఐటి లో చేరావ్...నేను అకాడమీ లో చేరాను...
నువు డిగ్రీ కోసం రేయింబవళ్ళూ కష్టించావ్... నేను ప్రపంచంలోనే అత్యంత కఠిన పరిస్థితులమధ్య ట్రైన్ అయ్యాను... నువ్వు బి.టెక్ పూర్తి చేశావ్... నేను కమీషండ్ ఆఫీసర్ అయ్యాను...
నీకు రోజూ ఉదయం 7 తో మొదలయ్యి సాయంత్రం 6 తో ముగుస్తుంది ....
నాకు ఉదయం 4 తో మొదలయ్యి రాత్రుళ్ళు కూడా శిక్షణ పొందాల్సి ఉంటుంది...
నీకు కాలేజీ లో స్నాతకోత్సవం ఉంటుంది ... నాకు పాసింగ్ ఔట్ పెరేడ్ ఉంటుంది..
నువ్వు బెస్ట్ కంపెనీలో బెస్ట్ ప్యాకేజీతో చేరతావ్... నేను నా ప్లటూన్ లో భుజాన రెండు నక్షత్రాలతో చేరతాను..
నీకు ఉద్యోగం వచ్చింది....నాకు జీవన పరమార్థం దొరికింది...
ప్రతి సందర్భంలోనూ నువ్వు నీ కుటుంబాన్ని కలుస్తావు...
నేను నా తల్లితండ్రులను చూసే సమయం కోసం ఎదురుచూస్తాను ..
నువ్వు పండగలన్నీ ఆనందోత్సాహాలతో జరుపుకుంటావ్...నేను నా సహచరులతో బంకర్లలో జరుపుకుంటాను..మనిద్దరికీ పెళ్లయింది.....
నీ భార్య నిన్ను రోజూ చూస్తుంది....నా భార్య నన్ను ఈరోజు ప్రాణాలతో చూస్తే చాలనుకుంటుంది.. నువ్వు బిజినెస్ ట్రిప్ కోసం విదేశాలు వెళ్తావ్...
నేను దేశ రక్షణ కోసం సరిహద్దుకు వెళ్తాను.. మనిద్దరమూ తిరిగొస్తాము...
చాలా రోజుల తర్వాత చూసిన నీ భార్య కన్నీళ్ళు నువ్వు తుడుస్తావు.. నేను తుడవలేను...
తనకు ఆత్మీయ కౌగిలి ఇస్తావ్..నేను ఇవ్వలేను...
ఎందుకంటే .... నేను శవపేటికలో ఉన్నాను... నా చాతీ మీద మెడల్స్ ఉన్నాయ్..
వాటి బరువుకు నేను లేవలేను..
నా పరలోక ప్రయాణానికి గుర్రపు బగ్గీ మీద అమర్చిన నా పార్థివ దేహం యొక్క పేటిక సైనికుని జీవన సాఫల్యమైన "భారత త్రివర్ణ పతాకంతో" అందంగా చుట్టబడి ఉంది...
ఆ గర్వించే క్షణాలు వదులుకొని నేను శవపేటిక, లోనుంచి బయటకు రాలేను....
మాతృభూమి రక్షణలో నా జీవితం సార్థకమైంది...
నా జీవితం ఈ లోకంలో ఇంతటితో సమాప్తం, పరలోకంలో ప్రారంభం ఎందుకంటే నేను సైనికుణ్ణి......అమరుడ్ని ..... నీ జీవితం ముందుకే వెళ్ళాలని ఆశిస్తూ
"నీ స్నేహితుడైన ఒక సైనికుడు".... జై హింద్....

సేకరణ : సహో. మణికంఠ, కె.పి. జోన్

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.